# ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం హాజరు ఉండాలి





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం 1 సెప్టెంబర్ 2026 పేజీలు : 8




# అర్హుల ఆశలు ఆవిరేనా?

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సర్వేలో అధికారుల వైఫల్యమా..?

లక్కీ డ్రా పేరుతో అర్హులకు అన్యాయమా..?

డ్రా పేరుతో తాసిల్దార్ చేతులు దులుపుకున్నాడా.?

గత సర్వే తప్పిదమా.. ప్రస్తుత అధికారుల నిర్లక్ష్యమా..?



మందమర్రి పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల ఆశలు మరోసారి ఆవిరయ్యే పరిస్థితి నెలకొంది. అర్హులైన పేదలకు ఇళ్లు అందించాల్సిన పథకం.. సర్వేలు, దరఖాస్తులు, ఎంపికల చుట్టూ తిరుగుతూ చివరకు లక్కీ డ్రా వరకు చేరడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ

ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగకార్య క్రమాలు, సభలు,ర్యాలీలు నిషేధం

నేటి నుంచి 30 తారీఖు వరకు నిబంధనలు వర్తి స్తాయినిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు



# మెటీరియల్ వచ్చి రోజులు గడుస్తున్నా పనులు మాత్రం ఎక్కడికక్కడే!

ప్రమాదం జరిగితేనే మరమ్మత్తులు చేపడతారా..?

...మందమర్రి మార్కెట్ నడిబొడ్డున గుంతల రోడ్డు.

....మూడు నెలలుగా వాహనదారుల అవస్థలు

...ప్రజా జ్యోతి కథనంతో కదిలిన అధికారులు..

...కంకర, ఇసుక పోసి చేతులు దులుపుకున్నారా..?



# కిషోర్ కుమార్ సేవలు మరువలేనివి



బదిలీలు, పదవీ విరమణలు ఉద్యోగ జీవితంలో సహజమే

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

# కుటుంబం కోసం సమయాన్ని కేటాయించాలి

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం

**మంచిర్యాల, 31, ఆగస్టు (ప్రజాజ్యోతి):**తమ కుటుంబ క్షేమం కంటే సమాజ క్షేమానికే ప్రాధాన్యతనిస్తూ నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం పోలీస్ అధికారులు ఇకపై తమ కుటుంబ సభ్యుల కోసం ఎక్కువ సమయం కేటాయిస్తూ సంతోషకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సోమవారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సన్మానించారు. కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ఎం. రవీందర్, ఎస్ఐ; బసవ దీపక్, ఏఎస్ఐ; దుంపల కొమురయ్య, ఏఎస్ఐ; చిలుముల మధునయ్య, హెడ్ కానిస్టేబుల్‌లను పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పోలీసు అధికారులు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం సేవలందిస్తారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ, ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పనిచేశారని తెలిపారు. కొన్ని సందర్భాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం



లెక్కచేయకుండా విధులు నిర్వర్తించారని కొనియాడారు. వారి సేవలు, అంకితభావం రాబోయే తరాల పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం అధికారులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నిత్యం యోగా, వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతూ సుఖసంతోషాలతో జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ రమేష్, సీసీ సందీప్‌తో పాటు పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టండి

## భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్

**మంచిర్యాల,31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**అసత్య ప్రచారాలు, రాజకీయ ఆరోపణలు మానుకుని చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ కోరారు . ఈ మేరకు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులను డిమాండ్ చేశారు. జాతీయ రహదారి నంబర్--63పై జోడు వాగుల సమీపంలో భాజపా కార్యకర్తలతో కలిసి సోమవారం ర్యాలీ నిర్వహించిన ఆయన అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జోడు వాగుల వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.120 కోట్లు మంజూరు చేసి, టెండర్ ప్రక్రియను పూర్తి చేసిందని తెలిపారు. అటవీ శాఖ అనుమతులు సైతం ఇప్పించిందని, త్వరలోనే వంతెన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. వంతెన నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి ఆదేశాల మేరకు జోడు వాగుల వద్ద ధర్నా నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధిపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే చెన్నూరు పట్టణంలో ఎలాంటి ఎస్టిమేషన్లు, టెండర్ ప్రక్రియ లేకుండానే ప్రధాన రహదారిలో సుమారు 200 ఇళ్లను కూల్చివేశారని ఆరోపించారు. అయితే ఇంతవరకు ఆ పనులు ప్రారంభం కాలేదని అన్నారు. రూ.కోటి వ్యయంతో నిర్మిస్తామని ప్రకటించిన వైకుంఠధామం పనులు బైనాక్యులర్‌తో చూసినా కనిపించని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో అవినీతి జరుగుతోందని స్వయంగా మంత్రి వివేక్ వెంకటస్వామే వీడియో విడుదల చేశారని గుర్తుచేశారు. ఈ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే జోడు వాగుల వంతెన అంశాన్ని కాంగ్రెస్ నాయకులు తెరపైకి



తెచ్చి రాజకీయ నాటకం ఆడుతున్నారని నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం జోడు వాగుల వంతెన పనులు ఆపివేసిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారని, పనులు ఆపివేసినట్లయితే టెండర్ ప్రక్రియ ఎందుకు పూర్తి చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై కనీస పరిజ్ఞానం లేకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసి, టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, అవసరమైన అనుమతులు ఇప్పించినందున త్వరలోనే వంతెన నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గర్రెపల్లి శాంత వెంకట నరసయ్య, పెగడపల్లి సర్పంచ్ రాము, జైపూర్ మండల పార్టీ ఇన్‌చార్జి మంత్రి రామయ్య, చెన్నూరు మండల అధ్యక్షులు బుర్ర రాజశేఖర్ గౌడ్, చెన్నూరు పట్టణ ప్రధాన కార్యదర్శులు కాగిత వెంకటేష్, మాణిక రైతు శంకర్, సీనియర్ భాజపా నాయకులు కొండపాక చారి, భీమారం మండల అధ్యక్షులు బోర్లకుంట శంకర్, చెన్నూరు పట్టణ నాయకులు తుమ్మ చిరంజీవి, తలారి రాజు, కొత్తూరి దుర్గాప్రసాద్, రమేష్‌తో పాటు భాజపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంచార జాతుల దినోత్సవం



**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సంచార జాతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మంచిర్యాల పట్టణంలోని బాయ్స్ హైస్కూల్ మైదానంలో సంచార జాతుల ప్రతినిధులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ సంచార జాతుల స్థితిగతుల్లో ఆశించిన మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. “ఎక్కడ వేసిన గొంగళి అక్కడే” అన్న చందంగా సంచార జాతుల జీవన పరిస్థితులు కొనసాగుతున్నాయని అన్నారు. సంచార జాతుల అభివృద్ధి కోసం రాష్ట్రంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం సంచార జాతులను రాజ్యాంగంలోని 3వ ఆర్టికల్‌లో చేర్చాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి చేయూతనందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో బీసీ, ఎంబీసీ, డీఎన్‌టీ వర్గాలకు వేర్వేరు కమిషన్లు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సంచార జాతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాచర్ల సదానందం, బోదంకి చందు, గగ్గూరి రాజన్న, కీర్తి రవి, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన తౌటం భాస్కర్‌కు సిక్కా ఆధ్వర్యంలో ఘన సన్మానం



**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రాంతంలోని సీఆర్‌పీహెచ్‌పీలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి సోమవారం పదవీ విరమణ చేసిన తౌటం భాస్కర్ ను సిక్కా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె. వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మొతుకూరి కొమరయ్య, క్లరికల్ ఇన్‌చార్జి బద్రి బుచ్చయ్య, ఎస్ఆర్‌పీ సీఆర్‌పీహెచ్‌పీ పిట్ కార్యదర్శి జిల్లాల రవి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సాయిరాజ్, జాయింట్ సెక్రటరీలు, కమిటీ సభ్యులు, కార్మిక సంఘ నాయకు లు పాల్గొని తౌటం భాస్కర్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తౌటం భాస్కర్ సుదీర్ఘ కాలం కంపెనీలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి సంస్థ అభివృద్ధికి అందించిన సేవలను కొనియాడారు. ఉద్యోగ జీవితంలో సహచరులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించారని అన్నారు. పదవీ విరమణ అనంతరం తౌటం భాస్కర్ జీవితం ఆరోగ్యం, ఆనందం, ఆయురారోగ్యాలు, కుటుంబ సంతోషాలతో నిండిపోవాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆయన మరింత ప్రశాంతమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపాలని శుభాకాంక్షలు తెలిపారు.

# రేపు (ఈనెల 2న) స్వర్ణోత్సవ వేడుకలకు ముస్తాబవుతున్న ఎస్ఆర్పీ--1 గని

**ఈ సింగరేణి గని పై "ప్రత్యేక కథనం "........**

**ఎస్ఆర్పీ--1 ప్రస్థానం ఒక గని కథ కాదు.. ఒక ప్రాంతం ఎదుగుదల కథ**

**అర్ధశతాబ్దపు అజేయ ప్రస్థానం.. శ్రీరాంపూర్ అభివృద్ధికి తొలి అడుగు**

**ఉత్పత్తి, భద్రత, సాంకేతికతలో సింగరేణికి ఆదర్శంగా 50 ఏళ్ల ఘన వారసత్వం**

**ఈనెల 2న స్వర్ణోత్సవ వేడుకలకు ముస్తాబవుతున్న ఎస్ఆర్పీ--1 గని**




**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**తెలంగాణ కొంగుబంగారం సింగరేణి. సింగరేణి కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే కాదు.. లక్షలాది కుటుంబాలకు కన్నతల్లి. అలాంటి సింగరేణి సంస్థలో శ్రీరాంపూర్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన ఎస్ఆర్పీ--1 భూగర్భ గని ఐదు దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటోంది. 1976 సెప్టెంబర్ 2న పురుడు పోసుకున్న ఈ గని.. 1978లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించి నేటి వరకు అప్రతిహతంగా కొనసాగుతూ శ్రీరాంపూర్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. ఈనెల 2న 50 వసంతాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలకు ముస్తాబవుతోంది.




**ఇది కేవలం ఒక గని కాదు.. ఒక ప్రాంత అభివృద్ధికి తొలి అడుగు**

1976 సెప్టెంబర్ 2న నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు చేతుల మీదుగా ఎస్ఆర్పీ--1 గనికి అంకురార్పణ జరిగింది. 1978లో బొగ్గు వెలికితీత ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు విద్యుత్ అవసరాలకు కావాల్సిన బొగ్గును సరఫరా చేస్తూ రాష్ట్ర, దేశ అభివృద్ధిలో ఈ గని కీలక పాత్ర పోషిస్తోంది. ఎస్ఆర్పీ--1 ఇంక్లైన్ గని 167 హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఇందులో 16 హెక్టార్లు అటవీ భూమి కాగా.. గనిలో భౌగోళిక బొగ్గు నిల్వలు 25.42 మిలియన్ టన్నులుగా ఉన్నాయి. 1976లో ఈ గని ప్రారంభమయ్యే నాటికి శ్రీరాంపూర్ ఒక చిన్న వ్యవసాయ ఆధారిత గ్రామం. కనీస మౌలిక వసతులకు కూడా నోచుకోని వెనుకబడిన ప్రాంతంగా ఉండేది. విద్య, వైద్య సదుపాయాలు అరకొరగా ఉండేవి. ఎస్ఆర్పీ--1 గని ప్రారంభమైన నాటి నుంచి స్థానికులకు సింగరేణిలో ఉద్యోగాలు లభించాయి. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయి. ఉపాధి అవకాశాలు పెరిగాయి. సింగరేణి రాకతో శ్రీరాంపూర్ రూపురేఖలే మారిపోయాయి. ఒక గ్రామం క్రమంగా పట్టణంగా రూపుదిద్దుకుంది. వివిధ వ్యాపారాలు, కాంట్రాక్టు పనులు విస్తరించాయి. జనాభా పెరిగింది. కాలనీలు, రోడ్లు, విద్యుత్, పాఠశాలలు, కళాశాలలు, ఇతర మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయి. ఒక ప్రాంతం సామాజిక, ఆర్థిక ప్రగతిలో ఎస్ఆర్పీ--1 గని చెరగని ముద్ర వేసింది.

**అక్షరాల వెలుగులు.. వేలాది జీవితాల్లో ఉన్నత శిఖరాలు**

ప్రాంత ప్రజల అభ్యున్నతిలో భాగంగా అక్షరాస్యత పెంపు లక్ష్యంతో సింగరేణి ప్రారంభించిన పాఠశాలలు, కళాశాలలు ఎన్నో వేల మంది చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పాయి. ఆ విద్యాసంస్థల్లో అక్షరాలు దిద్దుకున్న అనేక మంది నేడు కలెక్టర్లు, వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలుగా దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో ఉన్నత హోదాల్లో రాణిస్తున్నారు.

అందుకే ఎస్ఆర్పీ--1 గని కథ కేవలం బొగ్గు ఉత్పత్తి కథ కాదు.. ఒక ప్రాంత విద్యా, సామాజిక, ఆర్థిక అభివృద్ధి కథ కూడా.

**కాలినడక నుంచి ఆధునిక సాంకేతికత వరకు**

అత్యంత గ్రేడియంట్ గల ఎస్ఆర్పీ--1 గని ప్రారంభమైన నాటి నుంచి దాదాపు నాలుగు దశాబ్దాల పాటు వేలాది మంది కార్మికులు కాలినడకన భూగర్భంలోకి దిగి, సుదీర్ఘ కాలినడకతో పని ప్రదేశాలకు చేరుకుని ఉత్పత్తికి బాటలు వేశారు. కార్మికులపై భారం తగ్గించేందుకు 2012లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా ఉద్యోగులు పని ప్రదేశాలకు చేరుకునేందుకు పట్టే సమయం గణనీయంగా తగ్గింది. గతంలో మాదిరిగా గంట ముందుగానే చేరుకోవాల్సిన పరిస్థితి తగ్గడంతో ఉద్యోగులకు సమయం ఆదా కావడమే కాకుండా దాని ప్రభావం ఉత్పత్తిపైనా పడింది.

**ఎస్‌డీఎల్ యంత్రాలతో రికార్డుల మోత**

సింగరేణిలోనే అత్యంత గ్రేడియంట్ ఉన్న ఎస్ఆర్పీ--1 గనిలో 2014లో ఎస్‌డీఎల్ యంత్రాలను ప్రవేశపెట్టడం మరో సాంకేతిక మైలురాయిగా నిలిచింది. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఈ యంత్రాలు కార్మికుల శారీరక శ్రమను తగ్గించడమే కాకుండా బొగ్గు ఉత్పత్తిలో రికార్డులను బద్దలు కొట్టాయి. ఎస్‌డీఎల్ యంత్రాలు ప్రవేశపెట్టిన మొదటి ఏడాదిలోనే 105 శాతం ఉత్పత్తి సాధించింది. అనంతరం 2016లో 105 శాతం, 2017లో 100 శాతం, 2018లో 102 శాతం, 2019లో ఏకంగా 135 శాతం, 2020లో 103 శాతం, 2021లో 101 శాతం, 2022లో 102 శాతం ఉత్పత్తి సాధించింది. 2023లో ఏకంగా 200 శాతం ఉత్పత్తి సాధించి రికార్డు సృష్టించింది. 2024లో 104 శాతం, 2025లో 104 శాతం ఉత్పత్తి నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 116 శాతం ఉత్పత్తితో దూసుకెళ్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో శ్రీరాంపూర్ ఏరియాలోనే కాకుండా సింగరేణిలో 100 శాతం ఉత్పత్తి సాధించిన గనుల్లో ఎస్ఆర్పీ--1 ముందువరుసలో నిలిచింది.

**కార్మికుడిగా అడుగుపెట్టి.. అధికారిగా ఎదిగిన వారు ఎందరో**

ఎస్ఆర్పీ--1 గని సింగరేణి ఉద్యోగుల ఎదుగుదలకు కూడా వేదికగా నిలిచింది. అండర్‌గ్రౌండ్‌లో కార్మికులుగా విధులు ప్రారంభించి సంస్థ కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని అధికారులు, ఎగ్జిక్యూటివ్‌లు, జీఎంలు, డైరెక్టర్లుగా పదోన్నతి పొందిన వారు ఉన్నారు. ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా ప్రస్థానం ప్రారంభించి జీఎంలుగా, డైరెక్టర్లుగా ఎదిగిన వారు కూడా ఉన్నారు. కార్మికుడి ప్రతిభకు, కృషికి సింగరేణిలో లభించే అవకాశాలకు ఎస్ఆర్పీ--1 గని ఒక ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది.

**భద్రతలో హ్యాట్రిక్.. జాతీయ స్థాయిలో గుర్తింపు**

బొగ్గు ఉత్పత్తి సంస్థల్లో అత్యంత కీలకమైన భద్రత, రక్షణలో ఎస్ఆర్పీ--1 గని సింగరేణిలోనే అత్యంత సురక్షితమైన గనిగా పేరు గడించింది. కంపెనీ నిబంధనలు, రక్షణ సూత్రాలను పాటిస్తూ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. 50వ, 51వ, 52వ వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో వరుసగా బహుమతులు సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. ఇటీవల జరిగిన 56వ వార్షిక భద్రతా వారోత్సవాల్లో గ్రూప్--4 గనుల్లో మొదటి బహుమతి సాధించింది. జాతీయ స్థాయిలో బొగ్గు మంత్రిత్వశాఖ నిర్వహించే రేటింగ్స్‌లో 2018--19 సంవత్సరానికి ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించి సింగరేణి సంస్థతో పాటు శ్రీరాంపూర్ ఏరియాకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది.

**8.9 మిలియన్ టన్నుల బొగ్గు.. విద్యుత్ వెలుగులకు బాట**

1978 నుంచి గత ఆర్థిక సంవత్సరం వరకు దాదాపు 8.9 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తికి దోహదపడింది. రాష్ట్ర, దేశ అభివృద్ధిలో భాగస్వామిగా నిలిచింది. ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, భద్రత, సాంకేతికత, సంక్షేమం వంటి రంగాల్లో ఆదర్శంగా నిలుస్తూ ఐదు దశాబ్దాల ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది.

**మూసివేత ముప్పును అధిగమించి.. మరో నాలుగేళ్ల జీవితం**

2025లో గని ఉత్పత్తి నిలిపివేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. గనిలో ఉపాధి పొందుతున్న ఉద్యోగులు, వారి కుటుంబాలు, స్థానికులు గని మూసివేస్తున్నారనే ఆందోళనకు గురయ్యారు. అయితే శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, గని ఏజెంట్ రవికుమార్, మేనేజర్ ఆత్మారాం సహాని, ఇతర అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మూసివేసిన సీములను తిరిగి ప్రారంభించే అవకాశం ఉందా అనే అంశంపై అధ్యయనం చేశారు. ఆ అధ్యయనం ఫలితంగా 2026లో సీమ్--1ను ప్రారంభించడంతో పాటు సీమ్--1, సీమ్--2 ఉత్తర భాగంలో మిగిలిన బొగ్గును వెలికితీయాలని యాజమాన్యం నిర్ణయించింది. దీంతో గని జీవితకాలం మరో మూడు నుంచి నాలుగేళ్లు పెరిగింది. దీంతో ప్రత్యక్షంగా వందలాది మంది ఉద్యోగులకు, వారి కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించడమే కాకుండా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి భరోసా లభించింది.

**నివాస ప్రాంతాల కింద.. అత్యంత భద్రతతో ఉత్పత్తి**

నివాస ప్రాంతాల కిందనే ఎస్ఆర్పీ--1 గని ఉత్పత్తి పనులు కొనసాగుతున్నప్పటికీ గనుల భద్రతా డైరెక్టరేట్ జనరల్ అనుమతులు, మార్గదర్శకాలకు లోబడి అత్యంత రక్షణతో బొగ్గు ఉత్పత్తి కొనసాగుతోంది. భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఉత్పత్తి సాధించడం గని ప్రత్యేకతగా నిలుస్తోంది.

**50 ఏళ్ల వారసత్వం.. భావితరాలకు స్ఫూర్తి**

సెప్టెంబర్ 2, 2026న 50 వసంతాలు పూర్తిచేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న ఎస్ఆర్పీ--1 గని.. అంకితభావానికి, కృషికి, ప్రగతికి ప్రతీకగా నిలుస్తోంది. ఐదు దశాబ్దాల అప్రతిహత వారసత్వంతో భావితరాల సింగరేణి ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. గని 50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ పా గౌతం పొట్రు, డైరెక్టర్ (పీపీ) కే. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఓపీ) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమలరావు, ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, యూనియన్ల ప్రతినిధులు, ఎస్ఆర్పీ--1 గని అధికారులు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేస్తూ.. రాబోయే రోజుల్లో గని మరింత రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఆకాంక్షించారు.

**ఎస్ఆర్పీ--1 ప్రస్థానం ఒక గని కథ కాదు.. ఒక ప్రాంతం ఎదుగుదల కథ.**

ఐదు దశాబ్దాలుగా భూగర్భంలో బొగ్గును వెలికితీస్తూ.. వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ.. శ్రీరాంపూర్ అభివృద్ధికి బాటలు వేస్తూ.. రాష్ట్ర, దేశ విద్యుత్ అవసరాలకు ఇంధనాన్ని అందిస్తూ సాగుతున్న ఈ గని ప్రస్థానం సింగరేణి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుంది.

# పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం

### కార్మికుల సేవలు అభినందనీయం

### శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు

**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సీహెచ్‌పీ) విభాగంలో పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులను ఇంటక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇంటక్ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, ఇంటక్ శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు, కేంద్ర ఉపాధ్యక్షుడు పేరం రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందుతున్న సీనియర్ అసిస్టెంట్ తౌటం భాస్కర్, ఎలక్ట్రీషియన్ సుంచు అశోక్‌లను కార్మికుల సమక్షంలో పూలబొకే లు, జ్ఞాపికలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జెట్టి శంకర్రావు మాట్లాడుతూ, పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు ఉద్యోగులు తమ సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో తోటి కార్మికులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, అధికారుల సూచనలు, సలహాలు, ఆదేశాలను పాటిస్తూ తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా, నిర్విఘ్నంగా నిర్వహించారని కొనియాడారు. సింగరేణి



సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేయడంతో పాటు, తోటి కార్మికుల సంక్షేమానికి తమ వంతు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. యూనియన్ పరంగానూ కార్మికులకు అండగా నిలిచి సేవలందించిన ఈ ఇద్దరు ఉద్యోగులు తమ స్ఫూర్తిదాయక సేవలతో కార్మికుల హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని జెట్టి శంకర్రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రటరీ అన్‌రెడ్డి సమ్మిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ లతీఫ్, ఇంటక్ నాయకులు తిరుపతిరెడ్డి, రవి, రాగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### సెప్టెంబర్ 7న మంచిర్యాలలో బీసీ, ఎస్సీ,ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా



**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో సోమవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. అనంతరం ఈ సమస్యపై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్, రాష్ట్ర అధ్యక్షులు తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్ ఆదేశాల మేరకు, ధర్మ సమాజ్ పార్టీ సూచనలతో రాష్ట్ర కమిటీ నిర్ణయం ప్రకారం జిల్లాలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 7న మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ధర్నాకు విద్యార్థులు, తల్లిదండ్రులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మంచర్ల సదానందం, ధర్మ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎదునూరి రమేష్, ధర్మ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు నందిపాటి రాజు, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మందమర్రి మండల అధ్యక్షులు మేడి రాజు తదితరులు పాల్గొన్నారు. "విద్యార్థుల భవిష్యత్తు కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి" అని నాయకులు నినదించారు.

# ప్రకృతి రక్షణతోనే మానవ మనుగడ

### ప్రతి పౌరుడు ప్రకృతి మిత్రుడిగా మారాలి ప్రకృతి మిత్ర రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్

### ప్లే కార్డుల ప్రదర్శనతో అవగాహన.. నినాదాలతో ప్రకృతి పరిరక్షణ సందేశం

**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రకృతి రక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని, ప్రతి పౌరుడు ప్రకృతి మిత్రుడిగా మారి పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషి చేయాలని ప్రకృతి మిత్ర రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ ప్రభుత్వ పర్యావరణ వాల్టా అథారిటీ సెనేట్ పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ పిలుపునిచ్చారు. ప్రకృతి మిత్ర తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అవార్డు గ్రహీత కొత్తూరు ముకుందం ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ నగరంలోని బ్యాంక్ కాలనీలోని పార్కులో "ప్రకృతి రక్షణ.. మన బాధ్యత" అనే అంశంపై స్థానిక ప్రజలు, వాకర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లే కార్డుల ప్రదర్శనతో పాటు నినాదాలు చేస్తూ ప్రకృతి పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడు ప్రకృతి, జల వనరులు, అడవులు, వన్యప్రాణులను సంరక్షించేందుకు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రకృతికి విరుద్ధమైన పనులకు దూరంగా ఉండాలని సూచించారు. ఇటీవల నేపాల్‌లో చోటుచేసుకున్న ప్రకృతి విలయం నుంచి ప్రతి ఒక్కరూ గుణపాఠాలు నేర్చుకోవాలని అన్నారు. మన అలవాట్లు నేలకు, గాలికి, నీటికి హాని కలిగించని విధంగా ఉండాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని మానివేసి బజారుకు వెళ్లేటప్పుడు బట్ట



సంచులను ఉపయోగించాలని తెలిపారు. వివిధ సందర్భాల్లో మొక్కలు విరివిగా నాటి వాటిని సంరక్షించాలని, చిన్న చిన్న దూరాలకు సైకిల్ లేదా కాలినడకన వెళ్లే అలవాటు చేసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు కొత్తూరు ముకుందం మాట్లాడుతూ, మన ఆరోగ్యం, భవిష్యత్ తరాల ఆరోగ్యం కోసం ప్రకృతిని రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. యువత, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం గుండేటి యోగేశ్వర్ పార్కు సభ్యులకు రెండు సేంద్రియ ఎరువుల బస్తాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రకృతి మిత్ర ముఖ్య బాధ్యులు, సభ్యులు హర్జీత్ సింగ్, రవికుమార్, శ్రీనివాస్, యు.వి. రఘురామ్ రెడ్డి, రామస్వామి, జి. రాజిరెడ్డి, సత్యనారాయణ, మనోహర్ రెడ్డి, అంజయ్య, కరుణాకర్, ఆనందం, ఎన్. రాజిరెడ్డి, సామల కిరణ్, అశోక్, రవీందర్ రెడ్డి, రాజేష్ తదితరులతో పాటు బ్యాంక్ కాలనీ వాకర్స్ పాల్గొన్నారు.

## పుస్తకాలు రాక.. యూనిఫాం లేక..

## పేద విద్యార్థుల పాట్లు!

**మంచిర్యాలరూరల్ ఆగష్టు31(ప్రజాజ్యోతి)** విద్యా సంవత్సరం ప్రారంభమై రెండున్నర నెలలు గడిచినా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందకపోవడంపై తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టివియువి) ఆందోళన వ్యక్తం చేసింది. విద్యార్థుల చదువుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఆలస్యమైతే..నష్టపోయేది పేద విద్యార్థులేనని పేర్కొంది.ఈమేరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో టివియువి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా టివియువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది మంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు.విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, నోట్‌బుక్స్,యూనిఫామ్స్ పూర్తిస్థాయిలో అందలేదని ఆరోపించారు.'చదువు ఉచితం' అని ప్రభుత్వం ప్రగల్బాలు పలుకుతున్న సమయంలో.. పుస్తకాల కోసం తల్లిదండ్రులు డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి రావడం సరికాదని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు సొంతంగా పుస్తకాలు, యూనిఫామ్స్ కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.పుస్తకాలు లేక తరగతిలో పాఠాలను అనుసరించడం కష్టమవుతోందని, యూనిఫామ్ అందకపోవడం కూడా విద్యార్థుల్లో అసౌకర్యానికి కారణమవుతోందని తెలిపారు. ఈసమస్యను విద్యాశాఖ అధికారులు అత్యవసరంగా పరిగణించి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్,



యూనిఫామ్స్ పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల విద్యా హక్కుకు సంబంధించిన అంశంలో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు పాఠశాలల వారీగా పరిస్థితిని సమీక్షించాలని కోరారు .ఈకార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు బచ్చల జశ్వంత్, ఆవునూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# శరీర అవయవ దానానికి సింగరేణి దంపతుల ముందడుగు

## ఆదర్శంగా నిలిచిన మంద మల్లారెడ్డి దంపతులు..

### అభినందించిన సదాశయ ఫౌండేషన్



**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా సింగరేణి కుటుంబం మరోసారి ఆదర్శంగా నిలిచింది. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సింగరేణి ఓపెన్ కాస్ట్ మైన్ ఉద్యోగి మంద మల్లారెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన దంపతులు శరీర అవయవ దానానికి ముందుకు వచ్చారు. సమాజహితం కోసం వారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్య సలహాదారు నూక రమేష్, జిల్లా కన్వీనర్ కె. రాంరెడ్డి, ప్రతినిధులు బాబన్న (విశ్రాంత టీఎస్ఆర్టీసీ ఉద్యోగి), నీరటి రాజన్న, మొండయ్య, మహేందర్ రాజు, కొండ సమ్మయ్య, దేవి దయాళ్ (ఎస్‌సీసీఎల్) పాల్గొని మంద మల్లారెడ్డి దంపతులకు ఐడీ కార్డు, అభినందన సర్టిఫికెట్ అందజేసి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూక రమేష్ మాట్లాడుతూ, సదాశయ ఫౌండేషన్ గత 18 సంవత్సరాలుగా నేత్ర, అవయవ, శరీర దానాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ కృషి చేస్తోందన్నారు. ఈ కృషి ఫలితంగా తెలంగాణ రాష్ట్రం అవయవదానంలో దేశంలో రెండో స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 1,645 నేత్రదానాలు, 160 దేహదానాలు, 95 అవయవదానాలు జరిగాయని తెలిపారు. ఇందులో సింగరేణి కుటుంబాలు కూడా తమ ఆత్మీయుల మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానాలు చేసి సమాజహితానికి విశేషంగా తోడ్పడుతున్నారని అన్నారు. మంద మల్లారెడ్డి దంపతులు తీసుకున్న నిర్ణయం మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని, మరణానంతరం కూడా తమ అవయవాల ద్వారా ఇతరులకు జీవన వెలుగులు అందించాలనే వారి సంకల్పం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు పీఓ, మేనేజర్, అధికారులు, తోటి ఉద్యోగులు మంద మల్లారెడ్డి దంపతుల ఆదర్శ నిర్ణయాన్ని అభినందించారు.

# మంచిర్యాల గోదావరి తీరంలో మరో అభివృద్ధి అధ్యాయం ప్రారంభం

## పుష్కరఘాట్ అభివృద్ధి పనులకు భూమిపూజ





**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**మంచిర్యాల గోదావరి తీరంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పుష్కరఘాట్ అభివృద్ధి పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొని అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. గోదావరి తీర ప్రాంతాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడంతో పాటు, ఇక్కడికి వచ్చే భక్తులు, పర్యాటకులు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో పుష్కరఘాట్ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఘాట్ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, సంబంధిత అధికారులు, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలింగేశ్వర ఆలయంలో శ్రావణ సోమవారం పూజలు



**దండేపల్లి,ఆగస్ట్ 31(ప్రజాజ్యోతి):** మండలంలోని గూడెం గోదావరి నదీ తీరాన వెలసిన శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకుని భక్తుల సందడి నెలకొంది. పవిత్రమైన శ్రావణ మాసం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం, స్వామివారికి శ్రద్ధాభక్తులతో విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మహా లింగేశ్వరుడిని దర్శించుకుని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# 22ఏ నిషేధిత జాబితాలో 10,332 ఇళ్లు.. వెంటనే తొలగించాలి

**ప్రజల ఇబ్బందులకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావే కారణం**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్**

**జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం**



**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని మంచిర్యాల, నస్పూర్ ప్రాంతాలకు చెందిన 10,332 ఇళ్లను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడాన్ని వెంటనే ఉపసంహరించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నడిపెల్లి విజిత్ కుమార్ మాట్లాడుతూ.. మంచిర్యాల, నస్పూర్ ప్రాంతాల్లో దశాబ్దాలుగా ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకొని, మున్సిపల్ అనుమతులు పొందుతూ ఇంటి నంబర్లు తీసుకొని, క్రమం తప్పకుండా మున్సిపల్ పన్నులు చెల్లిస్తున్నప్పటికీ ఆయా ఇళ్లను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దుర్మార్గమన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ధనదాహానికి సామాన్య ప్రజలు బలవుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీలో సుమారు 500 నివాస గృహాలు, మార్కెట్ ప్రాంతంలోని సర్వే నంబర్ 87లో సుమారు 120 ఎకరాల స్థలంలో గత 50 సంవత్సరాలుగా ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకొని మున్సిపల్ అనుమతులు, ఇంటి నంబర్లు పొంది పన్నులు చెల్లిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన ల్యాండ్ రెగ్యులరైజేషన్ పథకాల కింద కొంతమంది తమ ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించుకున్నారని, ఆ స్థలాలకు అప్పటి తహసీల్దార్లు ఆర్ఓఆర్ చట్టం ప్రకారం అమలు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.

మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్, మంచిర్యాల మార్కెట్ ప్రాంతం, జన్మభూమి నగర్, రామ్‌నగర్, గర్మిళ్ల, హమాలీవాడ, దొరగారిపల్లి తదితర ప్రాంతాల్లో పట్టా భూములు కలిగి, ప్రభుత్వ అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్న వారిని సైతం నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా ఎన్‌టీఆర్ నగర్, తిలక్ నగర్, రాజీవ్ నగర్, అందాలమ్మ కాలనీ ప్రజలకు గత ప్రభుత్వాలు పట్టాలు మంజూరు చేసినప్పటికీ ప్రస్తుతం ఆయా ప్రాంతాలను 22ఏ జాబితాలో చేర్చారని తెలిపారు. దీనివల్ల ప్రజలు తమ ఇళ్ల భవిష్యత్తుపై భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిన ఇళ్ల వద్దకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, మంచిర్యాల ఎమ్మెల్యే అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని విజిత్ కుమార్ హెచ్చరించారు. ప్రజల ఇళ్లను వెంటనే 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత ప్రజల కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన తెలిపారు. ప్రజల ఇళ్లను తొలగించకపోతే బాధితులతో కలిసి ఎమ్మెల్యే ఇళ్లను సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జోడు వాగుల బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానుండటంతో

**ప్రధాని మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకుల క్షీరాభిషేకం**

**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**రెండు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారి--63 పరిధిలోని జోడు వాగుల బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, జోడు వాగుల బ్రిడ్జి నిర్మాణం కోసం ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం చొరవతో నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానుండటం సంతోషకరమైన విషయమన్నారు. ప్రజల చిరకాల సమస్యకు పరిష్కారం చూపుతున్న ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇళ్లలో అవినీతి ఆరోపణలు, 40 వేల ఉద్యోగాల హామీ అమలులో జాప్యం, చెన్నూరు నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ పనులు అర్థాంతరంగా నిలిచిపోవడం వంటి అంశాల



నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే కాంగ్రెస్ పార్టీ నాయకులు జోడు వాగుల బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం జరుగుతోందంటూ డ్రామా ఆడుతున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, రాజకీయ విమర్శలకు బదులుగా ప్రజా సమస్యల పరిష్కారంపై కాంగ్రెస్ నాయకులు దృష్టి సారించాలని నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ సూచించారు.

# అటవీ ప్రాంత రహదారుల వివరాలు వెల్లడించాలి

**ప్రజావాణిలో అఖిలపక్ష జేఏసీ వినతి**

**తిర్యాణి ఆగస్టు 31 (ప్రజా జ్యోతి ):** తిర్యాణి మండలంలోని అటవీ ప్రాంత గ్రామాలకు సంబంధించిన రహదారుల పూర్తి వివరాలను వెల్లడించాలని తిర్యాణి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో బంక నాగేష్‌తో పాటు సంబంధిత అధికారులకు అఖిలపక్ష జేఏసీ కమిటీ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా త్రింక్షెన్ నుంచి తిర్యాణి మండల కేంద్రంతో పాటు మంగి, గుండాల, గోపెరా తదితర అటవీ ప్రాంత గ్రామాలకు వెళ్లే రహదారుల్లో అటవీ శాఖ పరిధిలో ఉన్న రోడ్లు ఎన్ని కిలోమీటర్ల మేర ఉన్నాయో, వాటి పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. ఆయా రహదారులకు సంబంధించి ప్రస్తుతం ఉన్న పరిస్థితి, అటవీ పరిధిలోకి వచ్చే రోడ్ల పొడవు, సంబంధిత శాఖల పరిధి తదితర వివరాలను స్పష్టంగా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని మారుమూల అటవీ ప్రాంత గ్రామాలకు రహదారి సౌకర్యం ఎంతో కీలకమని, ప్రజలు నిత్యావసర పనులతో పాటు విద్య, వైద్యం, అత్యవసర సేవల కోసం రాకపోకలు సాగించేందుకు ఈ రహదారులపైనే ఆధారపడుతున్నారని జేఏసీ నాయకులు



పేర్కొన్నారు. రహదారులపై స్పష్టమైన వివరాలు అందితే భవిష్యత్తులో వాటి అభివృద్ధి, మరమ్మతులు, నిధుల మంజూరు వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ తో పాటు గిన్నెదరి, స్థానిక అటవీశాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించి, అటవీ ప్రాంత రహదారులకు సంబంధించిన వివరాలను త్వరగా అందించాలని అఖిలపక్ష జేఏసీ కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో జెఏసి మండల అధ్యక్షులు మడావి గుణవంతురావ్, బొమ్మ గోని శంకర్ గౌడ్, బొమ్మెన దశరథం తదితరు నాయకులు పాల్గొన్నారు

# మాదిగ హక్కుల సాధనకై పోరాటం



**--అన్నీ ఉద్యోగ నోటిఫికేషన్లో వర్గీకరణ అమలు చేయాలి**

**--రాజ్యాంగ రక్షణ కోసం ఐక్యత అవసరం**

**--లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ**

**లక్సెట్టిపేట, ఆగస్టు 31(ప్రజాజ్యోతి):** మాదిగ హక్కుల సాధనకై ఎంఆర్పీఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, అన్నీ ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ అమలు చేయాలనీ, రాజ్యాంగం, హక్కుల రక్షణకై అందరం ఐక్యత కావాలని ఎంఆర్పీఎస్ జిల్లా ఇంచార్జీ లింగంపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కమ్యూనిటీ భవనంలో ఎంఆర్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 9న వరంగల్ లో జరిగే ఎంఆర్పీఎస్ సభను జయప్రదం చేయాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ దళితులకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిప్పకుర్తి మల్లేష్, సర్పంచ్లు లింగంపల్లి వెంకటేష్, ములకల్ల రాందాస్, కౌన్సిలర్ బిరుదుల సత్యనారాయణ, సృజన్, సీనియర్ నాయకులు శెనిగరం లింగన్న, చాతరాజు రాజన్న, అద్దూరి దేవేందర్, తోటపల్లి మహేందర్, లింగంపల్లి సుధాకర్, ఎల్లయ్య, నిఖిల్, కల్లపల్లి వెంకటేష్, దర్శనాల రవితేజ, ఆరెల్లి ప్రవీణ్, నవీన్, కలమడుగు శ్రీకాంత్, మంద శంకర్, అద్దూరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సులొస్తున్నాయ్.. కానీ వసతులు ఎక్కడ?

**--మంచిర్యాల బస్టాండ్‌లో ప్రయాణికుల పాట్లు**






**మంచిర్యాలరూరల్ ఆగష్టు31 (ప్రజాజ్యోతి)** బస్సులు వచ్చి పోతున్నాయి.. ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు.. కానీ ప్రయాణికులకు అవసరమైన కనీస వసతులు మాత్రం కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మంచిర్యాల బస్టాండ్‌లో ప్రయాణికుల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.బస్సు కోసం గంటల తరబడి వేచి చూసే ప్రయాణికులకు సరిపడా కుర్చీలు లేకపోవడంతో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ప్రయాణికులు చెబుతున్నారు. వృద్ధులు, మహిళలు,చిన్నారులతో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటున్నారు.

**--వసతుల కంటే అవస్థలే ఎక్కువ**

బస్టాండ్‌లోని మూత్రశాలలు,మరుగుదొడ్ల నిర్వహణపై ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పరిశుభ్రత లోపించడంతో దుర్వాసన వస్తోందని,అత్యవసర పరిస్థితుల్లో కూడా వాటిని వినియోగించడానికి ఇబ్బందిగా ఉంటోందని అంటున్నారు. బస్టాండ్ పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం, పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతోందని వారు వాపోతున్నారు.

**--తాగునీటి కోసం బయటకు పరుగులు**

వేసవి,ఎండాకాలం అనే తేడా లేకుండా ప్రయాణికులకు తాగునీరు అత్యవసరం.కానీ బస్టాండ్‌లో తాగునీటి సదుపాయం సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు బయట నుంచి వాటర్ బాటిళ్లు కొనుగోలు చేసుకోవాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు.గతంలో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రస్తుతం ప్రయాణికులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజాధనంతో ఏర్పాటు చేసిన సదుపాయాలు ఎందుకు పనిచేయడం లేదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**--రోజూ వందల మంది..అధికారుల పట్టింపు కరువు?**

మంచిర్యాల బస్టాండ్ నుంచి హైదరాబాద్, వరంగల్, కరీంనగర్‌తో పాటు ఇతర ప్రాంతాలకు ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణిస్తుంటారు. ఇంతటి రద్దీ ఉన్న బస్టాండ్‌లో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు.ప్రయాణికుల సమస్యలను గుర్తించి కుర్చీలు,తాగునీరు, మరుగుదొడ్లు,పారిశుధ్యం వంటి కనీస వసతులను మెరుగుపరచాలని వారు కోరుతున్నారు.బస్టాండ్‌ను సందర్శించి పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్తో పాటుగా సంబంధిత అధికారులు, ఆర్టీసి యాజమాన్యాన్ని ప్రయాణికులు కోరుతున్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించండి.. ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## వాహనాల అసలు రిజిస్ట్రేషన్ నంబర్లు మార్చి డూప్లికేట్ నంబర్లతో తిరిగితే కఠిన చర్యలు

## వెంకటేశ్వర థియేటర్ చౌరస్తాలో మంచిర్యాల పోలీసుల విస్తృత వాహన తనిఖీలు

**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు తప్పవని మంచిర్యాల పోలీసులు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంచిర్యాల సీఐ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ చౌరస్తా వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్ఐలు, కానిస్టేబుళ్లు చౌరస్తా మీదుగా రాకపోకలు సాగిస్తున్న బైకులు, స్కూటీలు, ఆటోలు, కార్లు తదితర అన్ని రకాల వాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనదారులు హెల్మెట్ ధరిస్తున్నారా, వాహనాలకు ఇన్సూరెన్స్ ఉందా, రిజిస్ట్రేషన్ నంబర్ సక్రమంగా ఉందా, ఇతర వాహన పత్రాలు ఉన్నాయా అనే అంశాలను పరిశీలించారు. నిబంధనలు పాటించని వాహనదారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల సీఐ మాట్లాడుతూ ప్రజల ప్రాణాల రక్షణ, సురక్షిత ప్రయాణం కోసమే పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా కొంతమంది వాహనదారులు తమ వాహనాలకు కేటాయించిన అసలు రిజిస్ట్రేషన్ నంబర్లను మార్చి డూప్లికేట్ నంబర్లతో రాకపోకలు సాగిస్తున్న విషయం పోలీసుల దృష్టికి వచ్చినట్లు తెలిపారు. వాహనాల అసలు రిజిస్ట్రేషన్ నంబర్లను మార్చడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వాహనాలకు కేటాయించిన రిజిస్ట్రేషన్ నంబర్లను మార్చి డూప్లికేట్ నంబర్లతో ప్రయాణించడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సంబంధిత వాహనాన్ని గుర్తించడం కష్టతరమవుతుందని సీఐ పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన వ్యక్తి వివరాలను, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంలో కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. వాహనదారుల సంక్షేమం, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకునే ఈ అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకువస్తున్నామని తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా రిజిస్ట్రేషన్ నంబర్‌ను మార్చి నకిలీ లేదా డూప్లికేట్ నంబర్‌తో వాహనం నడిపితే ఇకపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం నిర్వహించిన తనిఖీల సందర్భంగా చాలా వరకు వాహనాల ఒరిజినల్ రిజిస్ట్రేషన్ నంబర్లను మార్చి డూప్లికేట్ నంబర్లతో ప్రయాణిస్తున్న యువత పోలీసుల దృష్టికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో యువత తల్లిదండ్రులు కూడా ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. పిల్లలపై గారాబంతో వారికి ఇష్టానుసారంగా వాహనాలు నడిపే అవకాశం కల్పించకుండా, వారు చట్టబద్ధంగా వాహనం నడుపుతున్నారా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే విషయాలను తల్లిదండ్రులు పరిశీలించాల్సిన బాధ్యత ఉందన్నారు. చిన్న వయసులోనే అత్యుత్సాహంతో వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తదితర అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని పోలీసులు



సూచించారు. వాహనాలకు కేటాయించిన రిజిస్ట్రేషన్ నంబర్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చకూడదని, నంబర్ ప్లేట్‌ను నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సురక్షితంగా ప్రయాణించి క్షేమంగా ఇంటికి చేరుకోవడమే ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఉండాలని సూచించారు. వాహనాల తనిఖీల సందర్భంగా వాహనదారులు పోలీసులకు సహకరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు కాకుండా వారి ప్రాణాలను కాపాడేందుకు, రహదారి ప్రమాదాలను నివారించేందుకు రూపొందించబడ్డాయని తెలిపారు. ఇకపై కూడా పట్టణంలో వాహన తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారితో పాటు వాహనాల అసలు రిజిస్ట్రేషన్ నంబర్లను మార్చి డూప్లికేట్ నంబర్లతో తిరిగే వారిపై ప్రత్యేక దృష్టి సారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మంచిర్యాల పోలీసులు స్పష్టం చేశారు.

# ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

## శ్రీరాంపూర్ ఏరియా ఇంచార్జ్ జీఎం ఏ.వి.రెడ్డి

## గుర్తింపు సంఘం ప్రతినిధులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశం

**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తోందని, ఉద్యోగుల సౌకర్యార్థం చేపట్టాల్సిన అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసేందుకు సంస్థ సిద్ధంగా ఉందని శ్రీరాంపూర్ ఏరియా ఇంచార్జ్ జీఎం ఏ.వి.రెడ్డి తెలిపారు. గుర్తింపు సంఘం ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఇంచార్జ్ జీఎం ఏ.వి.రెడ్డి అధ్యక్షతన గుర్తింపు సంఘం ప్రతినిధులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూలై నెల స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై సమీక్షించారు. గత సమావేశంలో ప్రస్తావించిన అంశాల పరిష్కారానికి చేపట్టిన చర్యలు, ఇప్పటికే పరిష్కరించిన సమస్యల వివరాలను గుర్తింపు సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఏరియా పరిధిలోని సమస్యలను దాదాపుగా పరిష్కరించామని, కార్పొరేట్ పరిధిలోని అంశాలతో పాటు ఇతర అనుమతులు అవసరమైన పనులను కూడా త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఇంచార్జ్ జీఎం ఏ.వి.రెడ్డి తెలిపారు. ఆగస్టు నెల స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రతినిధులు ఉద్యోగుల సౌకర్యార్థం ఏరియా పరిధిలోని వివిధ గనుల్లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జీఎం దృష్టికి తీసుకువచ్చారు. వివిధ గనుల్లో



ఉద్యోగుల కోసం రెస్ట్ హాళ్ల నిర్మాణం, ఇప్పటికే ఉన్న వాటికి మరమ్మతులు చేపట్టడం, సేఫ్ లాకర్ల ఏర్పాటు, బూట్లు, యూనిఫారాల సరఫరా వంటి అంశాలను ప్రస్తావించారు. అలాగే పని ప్రదేశాల్లో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించే లక్ష్యంతో అవసరమైన పనిముట్లు, యంత్రాలను సమకూర్చాలని కోరారు. ఉద్యోగుల నివాస ప్రాంగణాల సమీపంలో ఓపెన్ జిమ్‌లు, ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు, ఆర్కే-8 డిస్పెన్సరీలో ఫిజియోథెరపిస్ట్‌ను నియమించడం తదితర సమస్యలను కూడా యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. గుర్తింపు సంఘం ప్రతినిధులు ప్రస్తావించిన అన్ని అంశాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఇంచార్జ్ జీఎం ఏ.వి.రెడ్డి స్పష్టం చేశారు. ఉద్యోగులు, కార్మిక సంఘాలు యాజమాన్యానికి సహకరిస్తూ రక్షణతో కూడిన నాణ్యమైన ఉత్పత్తి సాధన ద్వారా సంస్థ అభ్యున్నతికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గుర్తింపు సంఘం శ్రీరాంపూర్ ఏరియా అసిస్టెంట్ బ్రాంచీ సెక్రటరీ బాజీ సైదా, ఎస్ఓ టు జీఎం కృష్ణప్రసాద్, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్‌కుమార్, ఎస్ఆర్‌పీ గ్రూప్ ఏజెంట్ రవి కుమార్, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (స్టోర్స్) మల్లయ్య, ఏరియా పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, డీవై ఎస్ఈ (వర్క్‌షాప్) భీమా, డీవై సీఎంఓ రమేష్ బాబు, ఐకే ప్రాజెక్ట్ మేనేజర్ నాగన్న, ఆర్కే-5 మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, ఎన్విరాన్‌మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, సీనియర్ పీఓ ప్రశాంత్, ఇతర అధికారులు, గుర్తింపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రయోగాల తోనే విజ్ఞానం



**దండేపల్లి,ఆగస్ట్ 31(ప్రజాజ్యోతి)**ప్రయోగాలతోనే విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తితో పాటువిజ్ఞానం పెంపొందించవచ్చని దీనితో వారు భావిశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దగలుగుతారని దండేపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంఘర్ష రాజేశ్వర రావు పేర్కొన్నారు. సోమవారం దండేపల్లిఉన్నత పాఠశాల లో జరిగిన జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధనతో పాటు పిల్లలకు పాఠ్యాంశాలకు అనుగుణంగా కచ్చితంగా ప్రయోగాలు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అప్పాల మనోహర్, సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఏ ఒక్క యువతీ యువకుడు ఉద్యోగం కోల్పోకూడదు

**ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఉద్యోగం సాధించాలి**

**మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

**పోలీస్, ఎస్ఐ, అటవీ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ ప్రారంభం**

**కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ**



**మంచిర్యాల, 31, ఆగస్టు (ప్రజాజ్యోతి):**పోలీస్ కానిస్టేబుల్, సబ్ఇన్స్పెక్టర్, అటవీ శాఖ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు కీ.శే. కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం మంచిర్యాల కాలేజీ రోడ్డులోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ప్రారంభించారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రతిభ ఉన్న ఏ ఒక్క యువకుడు, యువతి ఉద్యోగ అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన మెరుగైన శిక్షణ, సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణతో కూడిన అభ్యాసం అందించడం ద్వారా యువత తమ లక్ష్యాలను సాధించేందుకు సహకరిస్తామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కలతో ముందుకు సాగుతున్న యువతకు ఈ శిక్షణ కార్యక్రమం ఒక మంచి అవకాశంగా నిలవాలని ఆకాంక్షించారు. శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఉద్యోగం సాధించే వరకు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి చదివి, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు యువత నిరంతరం శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్, సభ్యులు, సింగరేణి సంస్థ అధికారులు, డీసీపీ భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందుతున్న కార్మికులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

**తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి**

**ఎస్ఆర్పీ 3డ3ఏ గనిలో టిబిజికేఎస్ ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం**

**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థలో ఎన్నో సంవత్సరాలు సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్న కార్మికులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎస్ఆర్పీ 3డ3ఏ ఇన్‌క్లైన్స్ గని ఆవరణలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫోర్‌మెన్--మెకానికల్‌గా విధులు నిర్వహించిన ఏ. మధుసూదన్ రావు, ఫోర్‌మెన్--ఎలక్ట్రికల్‌గా విధులు నిర్వహించిన కుమ్మరి మల్లేశం ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా వారిని కేతిరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ కార్మికులు అందించిన సేవలు ఎంతో విలువైనవని అన్నారు. సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల కృషి, అంకితభావం కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా



సింగరేణి కార్మికుల ఐక్యత, ఆత్మీయత కొనసాగాలని ఆకాంక్షించారు ఉద్యోగ విరమణ పొందుతున్న మధుసూదన్ రావు, మల్లేశం దంపతులు, కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని కోరుకున్నారు. ఉదయం 7 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో గని సెంట్రల్ కమిటీ సభ్యులు, ఏరియా కార్యదర్శులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు, ముఖ్య కార్యకర్తలు, గని కార్మికులు, మహిళా కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శారు.

# మెటీరియల్ వచ్చి రోజులు గడుస్తున్నా పనులు మాత్రం ఎక్కడికక్కడే!

**ప్రమాదం జరిగితేనే మరమ్మత్తులు చేపడతారా..?**

**...మందమర్రి మార్కెట్ నడిబొడ్డున గుంతల రోడ్డు.**

**....మూడు నెలలుగా వాహనదారుల అవస్థలు**

**...ప్రజా జ్యోతి కథనంతో కదిలిన అధికారులు..**

**...కంకర, ఇసుక పోసి చేతులు దులుపుకున్నారా..?**



**మందమర్రి టౌన్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి:** మందమర్రి పట్టణంలోని మార్కెట్ నడిబొడ్డున రహదారి గుంతలమయంగా మారి వాహనదారులకు నిత్య నరకం చూపిస్తున్నా సంబంధిత అధికారుల తీరు మాత్రం మారడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత మూడు నెలలుగా రోడ్డుపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని అధికారులు, ప్రమాదం జరిగే పరిస్థితి ఏర్పడిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. గత పది రోజుల క్రితం ప్రజా జ్యోతిలో రహదారి దుస్థితిపై కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. దీంతో గుంతలను పూడ్చేందుకు కంకర, ఇసుక వంటి మెటీరియల్‌ను రోడ్డుపైకి తరలించారు. అయితే అక్కడితోనే అధికారుల బాధ్యత ముగిసినట్లుగా కనిపిస్తోంది. మెటీరియల్ వేసి రోజులు గడుస్తున్నా.. అసలు మరమ్మత్తు పనులు మాత్రం ప్రారంభం కాకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**....కంకర పోశారు.. మరమ్మత్తులు మరిచారా..?**

గుంతలున్న చోట కంకర, ఇసుక పోయడంతో సమస్య పరిష్కారం అవుతుందని భావించిన ప్రజలకు నిరాశే మిగిలింది. సరైన విధంగా రోడ్డు మరమ్మత్తులు చేయకపోవడంతో వాహనాలు గుంతల మధ్యలోంచే వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతంలో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**...ప్రమాదం జరిగాకే మేల్కొంటారా..?**

“ఒక ప్రమాదం జరిగి ప్రాణాలు పోయిన తర్వాతే అధికారులు స్పందిస్తారా?” అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రహదారి దుస్థితి అధికారుల దృష్టికి వచ్చినా పనులు పూర్తి చేయకపోవడం వెనుక కారణం ఏమిటని నిలదీస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారా..? లేక పనులు చేపట్టాల్సిన కాంట్రాక్టర్ వైఫల్యమా..? అన్నది ప్రజలకు అంతుచిక్కడం లేదు. ప్రజా జ్యోతి కథనం వెలువడిన తర్వాత కనీసం స్పందించి మెటీరియల్ తీసుకురావడం అభినందనీయమే అయినా, పనులు పూర్తి చేయకుండా కంకర, ఇసుకను రోడ్డుపై వదిలేయడం వల్ల సమస్య మరింత జఠిలమవుతోందని స్థానికులు అంటున్నారు.

**....రోడ్డు కాదు.. ప్రమాదానికి ఆహ్వానం!**

మార్కెట్ ప్రాంతం కావడంతో ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. ఇలాంటి కీలకమైన ప్రాంతంలో మూడు నెలలుగా గుంతలు ఉన్నా శాశ్వత పరిష్కారం చూపకపోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రజల ప్రాణాలకు విలువ లేదా..? ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూస్తారా..? అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్ స్పందించి వెంటనే రహదారి మరమ్మత్తులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే మరోసారి ప్రమాదం జరిగి, ఆ తర్వాత హడావుడిగా పనులు చేపట్టే పరిస్థితి రాకుండా ఇప్పుడే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రామగుండం పోలీస్ అధికారుల సంఘానికి నూతన కార్యవర్గం

**అధ్యక్షుడిగా వి. నవీన్ కుమార్ ఎన్నిక..**

**సీపీ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కార్యవర్గం**



**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు సోమవారం కమిషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఎన్నికల నోడల్ అధికారి, అదనపు డీసీపీ కె. శ్రీనివాస్, ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు అదనపు డీసీపీ శ్రీనివాస్, ఏసీపీలు నాగేంద్ర గౌడ్, రమేష్, ఏఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ భీమేష్, ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ, ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలించి, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నోడల్ అధికారి, ఎన్నికల నిర్వహణ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ఎన్నికల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న 70 మంది పోలీస్ అధికారులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ వి. నవీన్ కుమార్ తన సమీప ప్రత్యర్థి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాంచందర్‌పై 5 ఓట్ల ఆధిక్యంతో రామగుండం కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా వి. నవీన్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ 291, శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్; ఉపాధ్యక్షులుగా ఎన్. శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్, సైబర్ క్రైమ్ విభాగం, ఎం. తిరుపతి, ఏఎస్ఐ, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్; ప్రధాన కార్యదర్శిగా జె. అంజనేయులు, సబ్‌ఇన్‌స్పెక్టర్, సీసీబీ రామగుండం; సంయుక్త కార్యదర్శిగా కె. ఓంకార్, కానిస్టేబుల్, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్; సంస్థాగత కార్యదర్శిగా డి. వినోద్ బాబు, కానిస్టేబుల్, ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్; కోశాధికారిగా టి. సుందర్ సింగ్, కానిస్టేబుల్, ధర్మారం పోలీస్ స్టేషన్ ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యనిర్వాహక సభ్యులుగా ఎం.డి. రిజ్వాన్ షా ఖాన్, హెడ్ కానిస్టేబుల్ 714, సీఎస్బీ రామగుండం, డి. అనిల్ కుమార్, కానిస్టేబుల్, సంత్‌నగర్ పోలీస్ స్టేషన్, సి. హెచ్. దేవరాజ్, కానిస్టేబుల్, సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్; కార్యవర్గ సభ్యులుగా ఎం. రాజిత, మహిళా పోలీస్ కానిస్టేబుల్, పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్, ఎ. కపిల్, ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్, సీఏఆర్ రామగుండం, డి. రాజం, ఏఆర్ఎస్ఐ, సీఏఆర్ బెల్లంపల్లి ఎన్నికయ్యారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం విజయం సాధించిన అభ్యర్థులకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారికంగా ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు సీపీ కార్యాలయంలో అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలుసుకుని మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా నూతనంగా ఎన్నికైన రామగుండం కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం ప్రతినిధులు తక్షణమే స్పందించాలని సూచించారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. పోలీస్ అధికారుల సంఘం సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ వారి సంక్షేమం కోసం కృషి చేయాలని సీపీ ఆకాంక్షించారు. సంఘం బాధ్యతాయుతంగా, సమన్వయంతో పనిచేస్తూ పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు.

## ఆదివాసీ భవనం మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి

**స్లాబ్ దెబ్బతిని ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న భవనంపై ఎమ్మెల్యేకు వినతి పత్రం**



**వాంకిడి. ఆగస్టు 31 ప్రజా జ్యోతి** వాంకిడి మండల కేంద్రంలోని ఆదివాసీ భవనం స్లాబ్ దెబ్బతిని మరమ్మతులకు నోచుకోకుండా ఉండటంతో భవనానికి సరిపడా నిధులు మంజూరు చేసి వెంటనే మరమ్మతులు చేపట్టాలని తుడుం దెబ్బ నాయకులు కోరారు ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్న ఆదివాసీ భవనం ప్రస్తుతం స్లాబ్ దెబ్బతినడంతో శిథిలావస్థకు చేరిందని నాయకులు పేర్కొన్నారు భవనానికి మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆదివాసీ సమావేశాలు కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు భవనం మరమ్మతులకు అవసరమైన సరిపడా నిధులు మంజూరు చేసి స్లాబ్‌తో పాటు భవనం మొత్తం పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు ఆదివాసీ ప్రజల అవసరాలకు ఉపయోగపడే భవనాన్ని నిర్లక్ష్యం చేయకుండా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల నాయకులు మాడవి భీంరావ్ సర్పంచులు సోయాం భీంరావ్ కోర్కెట పద్మ కొట్నాక జంగు అడ రాజు దుర్వ దిందర్శ కోవా మోతీరాం కోర్కెట జంగు కత్లే ఏశ్వంత్రావ్ సోయాం చందనసావ్ జుగ్నక అంబరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి



**ఆసిఫాబాద్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందే అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కాగజ్‌నగర్ ఎల్లాగౌడ్ తోటకు చెందిన సూర పరమేశ్వర్‌రావు బోరిగాం శివారులోని తన పట్టా భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరారు. కౌటాల, దహేగాం, బెజ్జూర్ మండలాలకు చెందిన పలువురు దివ్యాంగులు పింఛన్లు మంజూరు చేయాలని వినతిపత్రాలు సమర్పించారు. లింగాపూర్ మండలం పిట్టతండాకు చెందిన బోడ బాపూరావు డీఎంఎఫ్టీ నిధుల పనుల బిల్లులు, కెరమెరి మండలం పరందోలికి చెందిన రాథోడ్ పుష్పలత ఘాట్ సెక్షన్ గ్రావెల్ పనుల బిల్లులు మంజూరు చేయాలని కోరారు. ఉపాధి కోసం మీ-సేవ కేంద్రం కేటాయించాలని, జిల్లాలోని సంచార జాతులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని మరికొందరు విజ్ఞప్తి చేశారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## శ్రీ శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



**రెబ్బెన ఆగస్టు 31 ప్రజా జ్యోతి** దేవుల గూడా శ్రీ శ్రీ రాజ రాజేశ్వరి దేవాలయంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమంలో స్వామివారి ఆశీస్సులు పొందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అమూల్యమైన భోజనమును వడ్డించినారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఎగురపు స్వామి. మండల వైస్ పాక్స్ చైర్మన్ రంగు మహేష్. కొండపల్లి సర్పంచ్ వద్దె శాంతాబాయి. పోషన్న, రోల్ల పాడు మాజీ ఉపసర్పంచ్ కోడిపై వెంకటేష్, రెబ్బెన మాజీ వార్డు సభ్యులు గోగల రాజేష్, కొండపల్లి యువకులు విధులకు శ్రీకాంత్, సురభి రెస్టారెంట్ యాజమాన్య సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

**ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి..**

**సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు**



**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుతో కమిషనర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సీఐలతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదుల ప్రస్తుత స్థితిగతులను పోలీస్ కమిషనర్ తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల ప్రమేయం, పైరవీలకు తావులేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని అంబర్ కిశోర్ ఝా సూచించారు. ప్రజల సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ తరపున అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు పారదర్శకమైన పోలీసు సేవలను అందించడమే రామగుండం పోలీస్ కమిషనరేట్ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను నేరుగా స్వీకరించి, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అర్హుల ఆశలు ఆవిరేనా..?

**దబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సర్వేలో అధికారుల వైఫల్యమా..?**

**లక్కీ డ్రా పేరుతో అర్హులకు అన్యాయమా..?**

**డ్రా పేరుతో తాసిల్దార్ చేతులు దులుపుకున్నాడా.?**

**గత సర్వే తప్పిదమా.. ప్రస్తుత అధికారుల నిర్లక్ష్యమా..?**

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 31 ప్రజా జ్యోతి:**మందమర్రి పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల ఆశలు మరోసారి ఆవిరయ్యే పరిస్థితి నెలకొంది. అర్హులైన పేదలకు ఇళ్లు అందించాల్సిన పథకం.. సర్వేలు, దరఖాస్తులు, ఎంపికల చుట్టూ తిరుగుతూ చివరకు లక్కీ డ్రా వరకు చేరడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు అర్హులను గుర్తించాల్సిన అధికార యంత్రాంగం.. ఇళ్ల సంఖ్య కంటే దరఖాస్తులు ఎక్కువగా స్వీకరించి, అదృష్టం ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



**560 ఇళ్లు.. ఏళ్లుగా ఎదురుచూపులే..**

మందమర్రి పట్టణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకంలో భాగంగా 560 ఇళ్లను నిర్మించారు. ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత పలుమార్లు సర్వేలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించినప్పటికీ, ఇళ్ల పంపిణీ ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో నిరుపేదల ఎదురుచూపులు కొనసాగాయి. ప్రభుత్వం మారడంతో గతంలో నిర్వహించిన సర్వేలు, ఎంపికలను పక్కనపెట్టి కొత్తగా దరఖాస్తులు స్వీకరించి మళ్లీ సర్వే నిర్వహించడం లబ్ధిదారుల్లో గందరగోళానికి దారితీసింది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా అర్హతలు మారుతాయా? గతంలో అర్హులుగా గుర్తించిన వారు ఇప్పుడు అనర్హులుగా ఎలా మారారు? అన్న ప్రశ్నలు లబ్ధిదారుల నుంచి వినిపిస్తున్నాయి.253 ఇళ్లకు ఎంపిక.. మిగిలిన 307పై ఉత్కంఠ ఇటీవల 253 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను కేటాయించినట్లు తెలుస్తోంది. ఇక మిగిలిన 307 ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ంపై ఇప్పుడు ప్రధానంగా చర్చ జరుగుతోంది.ఇక్కడే అధికారుల సర్వేపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇళ్ల సంఖ్యకు అనుగుణంగా నిజమైన అర్హులను గుర్తించి ఎంపిక చేయాల్సిన అధికారులు.. అదనంగా దరఖాస్తులు స్వీకరించడం వల్ల చివరకు లబ్ధిదారుల ఎంపికను లక్కీ డ్రా ద్వారా చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**లక్కీ డ్రా.. అర్హతకు శాపమా.? అదృష్టవలిా?**

డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అనేది నిరుపేద కుటుంబానికి జీవితకాల కల. ఇల్లు లేని నిరుపేదను గుర్తించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత పరిశీలించి ఇల్లు కేటాయించాల్సిన పథకంలో.. చివరకు "ఎవరి పేరు వస్తే వారికి ఇల్లు" అనే తరహాలో లక్కీ డ్రా నిర్వహించాల్సి రావడం అధికారుల సర్వే విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇళ్ల సంఖ్య 307 కాగా, దరఖాస్తులు అంతకంటే ఎక్కువగా ఉంటే.. అందులో నిజంగా ఇల్లు లేని వారు ఎవరు? సొంత ఇల్లు ఉన్నవారు ఎవరు? ప్రభుత్వ ఉద్యోగులు, స్థిరమైన ఆదాయం ఉన్నవారు లేదా ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు ఉన్నారా? వంటి అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులను వేరు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.అయితే అర్హత పరిశీలన కంటే దరఖాస్తుల సంఖ్య పెరగడంతో లక్కీ డ్రా వైపు వెళ్లాల్సి వస్తే.. సర్వే ప్రక్రియలోనే లోపం ఉందా? అన్న సందేహం సహజంగానే తలెత్తుతోంది.

**..గత అధికారుల తప్పిదమా.. ప్రస్తుత అధికారుల నిర్లక్ష్యమా?**

గతంలో రెవెన్యూ అధికారులు నిర్వహించిన సర్వేలో తప్పిదాలు జరిగాయా? లేక ప్రస్తుతం నిర్వహించిన సర్వేలోనే లోపాలు చోటుచేసుకున్నాయా? అన్నది స్పష్టత రావాల్సి ఉంది. ఏ సర్వేలో తప్పు జరిగినా.. దాని భారాన్ని మాత్రం సంవత్సరాలుగా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలే మోయాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు."మాకు ఇల్లు కావాలి.. లక్కీ డ్రాలో అదృష్టం కాదు" అని పలువురు అర్హులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల సమాధానం ఎక్కడ?**

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఎంపిక ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సంబంధిత రెవెన్యూ అధికారులు పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఉంది. గతంలో ఎంతమందిని సర్వే చేశారు? ఎంతమందిని అర్హులుగా గుర్తించారు? ప్రస్తుతం ఎన్ని దరఖాస్తులు స్వీకరించారు? అర్హత పరిశీలన ఎలా జరిగింది? అనర్హులను ఏ ప్రాతిపదికన తొలగించారు? ఇళ్ల సంఖ్య కంటే దరఖాస్తులు ఎక్కువగా ఎందుకు స్వీకరించారు? లక్కీ డ్రా నిర్వహించాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అనే ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అర్హులు కోరుతున్నారు.

**..అర్హుల ఎంపికలో పారదర్శకతే కీలకం**

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం రాజకీయాలకు, సిఫారసులకు, అదృష్ట పరీక్షకు అతీతంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు. నిజంగా ఇల్లు లేని నిరుపేద కుటుంబాన్ని గుర్తించి, నిబంధనల ప్రకారం అర్హత నిర్ధారించి ఇల్లు కేటాయించడమే ప్రభుత్వ లక్ష్యం కావాలి.సర్వేలో పొరపాట్లు జరిగి ఉంటే వాటిని సరిదిద్దాలి. అర్హుల జాబితాను బహిరంగపరచాలి. అభ్యంతరాలకు అవకాశం కల్పించాలి. అప్పుడే ఎంపిక ప్రక్రియపై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుంది. అర్హులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు.సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చందయ్యతో కలిసి కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, సీఆర్‌పీలతో విద్యా ప్రమాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థల్లో నమ్మకంతో చేర్పిస్తున్నారని తెలిపారు. జిల్లాలో సెంట్రలైజ్ కిచెన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించడం వల్ల పాఠశాలల్లో హాజరు శాతం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచే బాధ్యత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. త్వరలో జిల్లాలో విద్యార్థుల హాజరు, నేర్చుకునే సామర్థ్యం తదితర అంశాలను పర్యవేక్షించేలా యాప్‌ను ఏర్పాటు చేసి వారాంతపు నివేదికలను సేకరించనున్నట్లు వెల్లడించారు.



విద్యార్థుల స్థాయికి అనుగుణంగా మల్టీ గ్రేడ్, మల్టీ లెవెల్ టీచింగ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తరచూ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల పోటీతత్వాన్ని పరిశీలించడంతో పాటు, వారి సామర్థ్యాలకు అనుగుణంగా తరగతుల విభజన, సీటింగ్ పొజిషన్‌ను సక్రమంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలలను సందర్శించే సమయంలో విద్యార్థులతో నేరుగా మాట్లాడాలని, వారి అభ్యాస స్థాయిని తెలుసుకోవాలని సూచించారు. సంబంధిత ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థుల్లో నేర్చుకునే సామర్థ్యాలను పెంపొందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని, సరైన టీచింగ్--లెర్నింగ్ మెటీరియల్ వినియోగించడం ద్వారా ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) శాతాన్ని మరింత పెంచాలని తెలిపారు. విద్యార్థులను నిశితంగా పరిశీలిస్తూ, వారి సామర్థ్యాలపై ఉపాధ్యాయులతో నిరంతరం సమీక్ష నిర్వహించాలని, తరగతుల బోధనా ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు టీచింగ్--లెర్నింగ్ మెటీరియల్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పాఠశాలలను తరచూ సందర్శిస్తూ బోధనా ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, అవసరమైన మేరకు వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థుల్లో పఠన శక్తిని వృద్ధి చేసి, నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు

**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అధికారులతో కలిసి అర్జీదారుల నుంచి సోమవారం దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించాలని కోరుతూ అర్జీలు సమర్పించారు. లక్సెట్టిపేట పట్టణానికి చెందిన మోటూరి శ్రీనివాస్, లక్సెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దండేపల్లి మండలం మేదరిపేట గ్రామానికి చెందిన సిద్ధి మల్లేష్, తమకు చెందిన భూమిని ఇతరుల పేరిట అక్రమంగా పట్టా మార్పు చేశారని, ఇట్టి పట్టాను రద్దు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని గర్మిళ్లకు చెందిన ఆవుల వెంకటేశం, గ్రామ శివారులో తనకు ఉన్న భూమికి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చీకటి కిషోర్ కుమార్ గౌడ్, తమ గ్రామపంచాయతీ పరిధిలో మురుగు కాలువపై నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరుతూ అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రతి దరఖాస్తుపై సమగ్రంగా విచారణ జరిపి, నిబంధనల మేరకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపేం దుకు ప్రజావాణి కార్యక్రమం ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని, అర్జీదారులకు సకాలంలో న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## 24 మందికి రూ.40,500 జరిమానా

### మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 24 మంది డ్రైవర్లను మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కోర్టులో హాజరు పరిచారు. కేసులను విచారించిన గౌరవ న్యాయస్థానం సంబంధిత 24 మంది డ్రైవర్లకు మొత్తం రూ.40,500 జరిమానా విధించింది. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉండటంతో పాటు, డ్రైవర్‌తో పాటు ఇతర వాహనదారులు, ప్రయాణికులు, పాదచారుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుంది. మద్యం సేవించిన అనంతరం వాహనం నడపడం వల్ల ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉన్నందున వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు . ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఇకముందు కూడా కఠిన చర్యలు తీసుకోబడతాయి. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. మద్యం సేవించిన అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనం నడపకుండా ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను వినియోగించుకోవాలన్నారు.

# నేడు (సెప్టెంబర్ 1న) పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలి

## టీజీఈజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి

### సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి

### ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):**సీపీఎస్‌కు వ్యతిరేకంగా నేడు (సెప్టెంబర్ 1న) నస్పూర్ ఐడీఓసీ కార్యాలయం వద్ద నిర్వహించనున్న పెన్షన్ విద్రోహ దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి సోమవారం పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మంచిర్యాలలోని టీఎన్జీవో భవన్‌లో గడియారం శ్రీహరి, జిల్లా సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి ఆధ్వర్యంలో అన్ని ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు, పెన్షనర్ల సంఘాలు, వివిధ శాఖల ప్రతినిధులతో ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, 2004 సెప్టెంబర్ 1 నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం కారణంగా ఉద్యోగుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత లేకుండా పోతోందని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకుని పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలు చేయాలని కోరారు. అలాగే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ పీఆర్సీ, ఈహెచ్ఎస్, డీఏలు, సుమారు రూ.12 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నేడు (సెప్టెంబర్ 1న) నిర్వహించే పెన్షన్ విద్రోహ దినం కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన అటెండర్ నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గడియారం శ్రీహరి కోరారు. జిల్లాలోని నస్పూర్ ఐడీఓసీ కార్యాలయం, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం, అన్ని తహసీల్దార్ కార్యాలయాలు, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నేటి (సెప్టెంబర్ 1న) మధ్యాహ్నం 1 గంటకు పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. టీజీఈజేఏసీ జిల్లా సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు ఐక్యంగా కృషి చేయాలని అన్నారు. సెప్టెంబర్ 1న జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సన్నాహక సమావేశంలో టీజీఈజేఏసీ జిల్లా కో-చైర్మన్లు శ్రీనివాస్‌రావు దేశ్‌పాండే, బట్టారి వెంకటేశ్వర్లు, సుమిత్, పుప్పాల హనుమంతరావు, శ్రీపతి బాపురావు, పొన్న మల్లయ్య, దుర్గా ప్రసాద్, భూముల రామ్మోహన్, పత్తి సత్తయ్య, డిప్యూటీ చైర్మన్లు బొద్దు శ్రావణ్‌కుమార్, సుధాకర్, వైస్ చైర్మన్లు సూరినేని గంగాధర్, ఒడిగ కృష్ణ, బి.రవీందర్, ఎస్.కిషన్, ఏ.సునీత, నాగుల గోపాల్, మోసిన్, కోశాధికారి సతీష్‌కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ రాంకుమార్, సెక్రటరీలు ఎన్.సత్యనారాయణ, తిరుపతి, వెంకటేష్, టీఎన్జీవో నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక నిఘా

## నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ చేస్తాం

## మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. హసన్



**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి):** నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని , నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ చేస్తాం అని మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. హసన్ హెచ్చరించారు. మంచిర్యాల పట్టణంలో నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. హసన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నంబర్ ప్లేట్లు లేకుండా, అస్పష్టంగా కనిపించే నంబర్ ప్లేట్లతో, రిజిస్ట్రేషన్ లేకుండా తిరుగుతున్న పలు ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. హసన్ మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు ఆర్టీవో నిబంధనల ప్రకారం తమ వాహనాలకు స్పష్టంగా కనిపించే నంబర్ ప్లేట్లను తప్పనిసరిగా అమర్చుకోవాలని సూచించారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, నేరాలకు పాల్పడిన వాహనాలను గుర్తించడం పోలీసులకు కష్టతరంగా మారుతుందని తెలిపారు. పట్టణంలో నంబర్ ప్లేట్లు లేని, అస్పష్టమైన నంబర్లతో తిరిగే వాహనాలపై ఇకపై కూడా నిరంతరం ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని ఎం.డి. హసన్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. హసన్ కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కే. అనిల్ కుమార్



**ఆసిఫాబాద్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కే. అనిల్ కుమార్ సూచించారు. సోమవారం సిర్పూర్ (యు) మండల కేంద్రంలో నిర్వహించిన మండల ప్రజా పరిషత్ జనరల్ బాడీ సమావేశానికి ఆయన మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పెండింగ్ సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం సమన్వయం చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి

విద్యార్థులతో ముఖాముఖి..

సమస్యలు అడిగి తెలుసుకున్న చైర్మన్



**ఆసిఫాబాద్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె. అనిల్‌కుమార్ సూచించారు.సోమవారం జైనూర్ మండలంలోని గౌరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించి భోజనం నాణ్యత, పరిశుభ్రతను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజూ సమయానికి పాఠశాలకు వస్తున్నారా, పాఠాలు సక్రమంగా బోధిస్తున్నారా, మధ్యాహ్న భోజనం రుచిగా, పరిశుభ్రంగా ఉంటుందా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అర్థమయ్యేలా బోధించడంతో పాటు వారి ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల అభిప్రాయాలను నేరుగా తెలుసుకోవడం ద్వారా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చవచ్చని అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి మంచి విద్య, పౌష్టికాహారం అందేలా సంబంధిత అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, జైనూర్ మండల అధ్యక్షుడు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు

## నేడు జిల్లాకు ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్

ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 31,ఆగస్టు( ప్రజా జ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీన జిల్లాకు ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డా. యోగితా రానా రానున్నారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఈ సందర్భంగా నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం 10:30 గంటలకు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ./తహసిల్దార్లతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో స్వీకరించిన ఫిర్యాదులు, అభ్యంతరాలతో పాటు 1 నుంచి 8 నమూనాలు, నియోజకవర్గం/ మండలాలకు సంబంధించిన 9, 10, 11, 11ఎ ఫారములను పూర్తి వివరాలతో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు అవసరమైన పూర్తి సమాచారంతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు...

సరండి 4వ వార్డు సభ్యురాలు మహేశ్వరి



**ఆసిఫాబాద్ ఆర్సీ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే ప్రజాప్రతినిధుల బాధ్యత అని సరండి గ్రామపంచాయతీ 4వ వార్డు సభ్యురాలు మహేశ్వరి పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వార్డు అభివృద్ధికి తనవంతు కృషి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆమె తెలిపారు. వార్డులో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం, అవసరమైన సందర్భాల్లో అధికారులతో మాట్లాడటం, గ్రామపంచాయతీ సమావేశాల్లో ప్రజల సమస్యలను ప్రస్తావించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, రహదారులు తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, అభిప్రాయాలను స్వీకరిస్తూ వార్డు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని మహేశ్వరి అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు, ప్రజల సహకారంతో 4వ వార్డును మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన వారికి వాటి ప్రయోజనాలు అందేలా సహకరిస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా బాధ్యత. 4వ వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తాను అని మహేశ్వరి తెలిపారు.

# మాణిక్‌గూడ పనుల్లో నాణ్యత ఏదీ?

**పనుల నాణ్యత శూన్యం.. ప్రజాధనం నీళ్లపాలు**

**రూ.42 లక్షలపై ఏదీ పారదర్శకత?**

**టెండర్ నుంచి బిల్లుల వరకు 'దర్యాప్తు' జరపాలి**

**కలెక్టర్ కలగజేసుకోవాలి:**

**సీపీఎం నాయకుడు దుర్గం దినకర్ డిమాండ్**



**ఆసిఫాబాద్ ఆగష్టు 31 ప్రజా జ్యోతి** అభివృద్ధి పేరుతో నాసిరకం పనులు చేపడుతూ అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజాధనం గాల్లో కలిసిపోతోందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాణిక్‌గూడ గ్రామంలో రూ.42 లక్షలకు పైగా నిధులు వెచ్చించి చేపట్టిన పనుల్లో నాణ్యత పూర్తిగా కొరవడిందని ఆరోపించారు. స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాధనానికి గండి కొడుతున్న తీరుపై మండిపడ్డారు.

**టెండర్లలో మతలబేంటి?**

మాణిక్‌గూడలో పనుల కేటాయింపు వెనుక తీవ్రస్థాయిలో అక్రమాలు చోటుచేసుకున్నాయని దినకర్ విమర్శించారు. రూ.42 లక్షల భారీ నిధులు కేటాయించడానికి అధికారులు ఏ ప్రాతిపదికను కొలమానంగా తీసుకున్నారో బహిర్గతం చేయాలన్నారు. అంచనాల రూపకల్పన, టెండర్ల నిర్వహణ, కాంట్రాక్టర్‌కు పనుల అప్పగింత వరకు ప్రతీది అనుమానాస్పదంగానే ఉందన్నారు. వెనుకబడిన ఆసిఫాబాద్ జిల్లాలో ప్రజాధనాన్ని ఇలా దుర్వినియోగం చేయడం బాధ్యతారాహిత్యమేనని అన్నారు.

**సమగ్ర విచారణ జరపాలి..**

ఈ వ్యవహారంలో జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని ప్రత్యేక దర్యాప్తునకు ఆదేశించాలని సీపీఎం తరపున విజ్ఞప్తి చేశారు. పనుల పరిపాలనా అనుమతుల నుంచి పర్యవేక్షణ, కొలతల నమోదు, బిల్లుల చెల్లింపు వరకు ప్రతీ దస్త్రాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు నాణ్యతా లోపాలు, నిధుల గోల్‌మాల్ ఉన్నట్లు తేలితే కాంట్రాక్టర్‌తో పాటు అక్రమాలకు సహకరించిన అధికారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల్లో పునాది అక్షరాస్యత పెంపొందించాలి

**అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**

**జనకాపూర్ మండల పరిషత్ పాఠశాల తనిఖీ**



**ఆసిఫాబాద్ ఆగష్టు 31 ప్రజా జ్యోతి** ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో పునాది అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞాన నైపుణ్యాలను పెంపొందించేందుకు విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం ఆసిఫాబాద్ మండలంలోని జనకాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్ (ఖీచీ) కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యసన స్థాయిలు, బోధనా-అభ్యసన ప్రక్రియలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థుల చదువు, రాత నైపుణ్యాలు, ప్రాథమిక గణిత భావనలపై వారికున్న అవగాహనను స్వయంగా ప్రశ్నించి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. తరగతి స్థాయికి అనుగుణంగా విద్యార్థులు చదవడం, అర్థం చేసుకోవడం, స్పష్టంగా రాయడం సాధించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.పాఠశాలల్లో రీడింగ్ కార్నర్లు, గ్రంథాలయాలను విద్యార్థులు క్రమం తప్పకుండా వినియోగించుకునేలా పఠన అలవాట్లను ప్రోత్సహించాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శ్రద్ధతో వినూత్న రీతిలో బోధన అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో-ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం ఉమాబాల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో ఘనంగా విముక్తి జాతుల దినోత్సవం

**51 ఎన్‌టీ/ఎస్ఎన్‌టీ/డీఎన్‌టీ సముదాయాల ప్రతినిధుల భాగస్వామ్యం**





**మంచిర్యాల, 31,ఆగస్టు ( ప్రజాజ్యోతి ):** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "విముక్తి జాతుల దినోత్సవం" కార్యక్రమాన్ని సోమవారం మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన 51 ఎన్‌టీ/ఎస్ఎన్‌టీ/డీఎన్‌టీ (విముక్తి, సంచార, అర్ధసంచార) సముదాయాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 51 ఎన్‌టీ/ఎస్ఎన్‌టీ/డీఎన్‌టీ సముదాయాల అభివృద్ధి, సంక్షేమం, సామాజిక సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సముదాయాల చారిత్రక నేపథ్యం, సామాజిక స్థితిగతులు, విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న 51 ఎన్‌టీ/ఎస్ఎన్‌టీ/డీఎన్‌టీ సముదా యాల ప్రతినిధులు తమ సమస్యలు, అవసరాలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సముదాయాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వారు అభినందించారు. జిల్లాలోని ఎన్‌టీ/ఎస్ఎన్‌టీ/డీఎన్‌టీ సముదాయాల ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై మరింత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీమతి నీరటి రాజేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది, 51 ఎన్‌టీ/ఎస్ఎన్‌టీ/డీఎన్‌టీ సముదాయాల ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సమస్యలను ప్రస్తావించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, రహదారులు తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, అభిప్రాయాలను స్వీకరిస్తూ వార్డు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని మహేశ్వరి అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు, ప్రజల సహకారంతో 4వ వార్డును మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన వారికి వాటి ప్రయోజనాలు అందేలా సహకరిస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలునాపై ఉంచిన నమ్మ కాన్నినిల బెట్టుకోవడమే నా బాధ్యత. 4వ వార్డు ప్రజల సమస్యలను పరి ష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తాను అని మహేశ్వరి తెలిపారు.

# రాహుల్ గాంధీపై కక్షపూరిత ఎఫ్ఐఆర్‌ను ఉపసంహరించాలి

## చెన్నూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో.. నల్ల బ్యాడ్జీలతో నిరసన

**మంచిర్యాల, 31, ఆగస్టు ( ప్రజాజ్యోతి):** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లో దురుద్దేశపూర్వ కంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను నిరసిస్తూ చెన్నూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భారీ రాస్తారోకోను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, డీసీసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కక్షపూరితమైనదని ఆరోపించారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ సమానత్వం, ప్రతి పౌరుడి గౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఉత్తరాఖండ్‌లో కుల వివక్షకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "సామాజిక న్యాయం కోసం.. రాజ్యాంగ పరిరక్షణ కోసం.. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది" అని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్, చెన్నూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ప్రసాద్ తివారి, కౌన్సిలర్లు అంబటి శంకర్, పెండ్యాల సాగర్, చెన్నూరి స్వప్న రాజేష్, నజ్మా అమీర్, కొమ్మెర



జయలక్ష్మి బ్రహ్మయ్య, ఆప్షన్ సభ్యులు సయ్యద్ సాహెర్, తనుగుల సరోజన రవి, ఎండీ ఖాజా బేగం ఖలీల్, సాధనమైన కృష్ణ పాల్గొన్నారు.అలాగే చెన్నూరు పట్టణ కన్వీనర్ లింగంపల్లి మహేష్, ఎండీ బషీర్, పాతర్ల నాగరాజు, చెన్న సూర్యనారాయణ, బెల్లంకొండ కరుణసాగర్ రావు, హిమవంత రెడ్డి, కొండు వెంకన్న, దాసరి కమలాకర్, ఎండీ నవాజ్, చింతల శీను, చిన్న వెంకటేష్, ఎండీ సుల్తాన్, ఎండీ అన్వర్, ఎస్కే అన్వర్, తగరం కృష్ణ, కలవండి మహేష్, పెద్దకొండ నరేష్, గాలిపల్లి తిరుపతి, చింతకింది ప్రశాంత్, పోగుల లక్ష్మణ్, ఎస్కే కరీం, ఎస్కే ఆతీఫ్, ఎండీ ఖదీర్, ఎండీ జావీద్, పెండ్యాల శ్రీకాంత్, తనుగుల సతీష్, కొంపెల్లి బానేష్, రమేష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నేఊరి శేఖర్, ఎల్ల, బజ్జూర్ రాజన్న, నీలం శ్రీనివాసు, ఎండీ వసీం, ఎండీ సలీం, చింతల లక్ష్మణ్, నూకల నరేష్, నవీన్, సచిన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ**

**ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగకార్య క్రమాలు, సభలు,ర్యాలీలు నిషేధం**

**నేటి నుంచి 30 తారీఖు వరకు నిబంధనలు వర్తి స్తాయినిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 31, (ప్రజా జ్యోతి )** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుం డా, సవ్యంగా కొనసాగించడానికి సెప్టెంబర్ ఒకటి నుండి 30 వ తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆ క్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ – 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని, సన్నాహాలు చేయరాదని తెలిపారు.నిషేధితఆయు ధాలు, కత్తులు, కర్రలు, దుడ్డ కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపే టువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. రానున్న గణపతి నవ రాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు ప్రజలందరూ సహకరిం చాలని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారితీసే ప్రజా సమావేశాలు, జనసమూహం లాంటివి పూర్తిగా నిషేధించ బడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చేప్పీ కర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు,మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించ బడ్డాయని సూచించారు చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చ ర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# ఊకె శిరీషకు న్యాయం చేయాలి

**హంతకులను కఠినంగా శిక్షించాలి**

**డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుర్గం రాజ్‌కుమార్**



**ఆసిఫాబాద్ ఆగష్టు 31 ప్రజా జ్యోతి**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి మండలానికి చెందిన ఆదివాసీ యువతి ఊకె శిరీష మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని డీవైఎఫ్ఐ కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి దుర్గం రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం శిరీషకు నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.శిరీష మృతి సాధారణ ఘటన కాదని, పకడ్బందీ ప్రణాళికతో హత్య జరిగిందనే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగం చేస్తూ సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో హైదరాబాద్‌లోని ప్రైమ్‌కేర్ ఆసుపత్రిలో పనిచేస్తున్న శిరీషకు యాజమాన్యం తగిన రక్షణ కల్పించకపో వడం దురదృష్టకరమన్నారు. మహిళా సిబ్బంది భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆసుపత్రి యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.శిరీషను హత్య చేసిన నిందితుడిని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టికానంద్, కోశాధికారి దుర్గం నిఖిల్, జిల్లా కమిటీ సభ్యు లు తాళ్లపెల్లి రాజేశ్వర్, సుంకె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్యే ఉంటూ.. సమస్యలపై నిరంతరం స్పందిస్తున్న వార్డు సభ్యుడు పెట్కులే విజయ్



**ఆసిఫాబాద్ ఆర్సీ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేయడమే లక్ష్యంగా సరండి గ్రామపంచాయ తీ 3వ వార్డు సభ్యుడు పెట్కులే విజయ్ ముందుకు సాగుతున్నా రు. వార్డు ప్రజలకు అందుబాటు లో ఉంటూ వారి అవసరాలను తెలుసుకోవడంతో పాటు, గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. వార్డులో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ సంబంధిత అధికా రుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నట్లు విజయ్ తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే అంశాలపై నిర్లక్ష్యం చేయకుండా, సమస్యల పరిష్కారం కోసం అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి సమస్యను ప్రజలతో చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించాలన్నదే తన అభిమతమని విజయ్ చెబుతున్నారు. పదవిని కేవలం హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావిస్తున్నానని ఆయన స్పష్టం చేస్తున్నారు. 3వ వార్డు అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని విజయ్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పాలనలో పారదర్శకత, ప్రజలతో నిరంతర సంబంధాలు, సమస్యలపై తక్షణ స్పందనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రజల నమ్మకమే నా బలం.. వార్డు అభివృద్ధే నా లక్ష్యం అనే ధృక్పథంతో ముందుకు సాగుతున్న పెట్కులే విజయ్, 3వ వార్డు ప్రజలకు మరింత చేరువవుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం హాజరు ఉండాలి

విద్యా ప్రమాణాల పెంపునకు చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్, ఆగస్టు 31 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యా ప్రమాణాలను పెంచడంతోపాటు విద్యార్థులు 100 శాతం పాఠశాలలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదా నందచారితో కలిసి మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలతో జూమ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని 627 పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలు అమలవుతున్నాయని, ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రెండో తరగతి నుంచే తెలుగు, ఇంగ్లిష్, గణితంపై విద్యార్థులకు పట్టు వచ్చేలా నాణ్యమైన బోధన అందించాలన్నారు. కంప్యూటర్ తరగతులు నిర్వహించాలని తెలిపారు.మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను క్రమం తప్పకుండా సందర్శించాలని సూచించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యం, పఠన శక్తిని పరిశీలించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు ఇవ్వాలన్నారు. విద్యార్థుల హాజరు తక్కువగా ఉన్న పాఠశాలలను గుర్తించి తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలు క్రమం తప్పకుండా బడికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో అకాడమీ క్వాలిటీ కంట్రోల్ అధికారులు శ్రీనివాస్, అబిద్ అలీ, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ ఇంట్లో అడుగుపెట్టిన కుటుంబం.. శుభాకాంక్షలు తెలిపిన విశ్వ ప్రసాద్ రావు



**ఆసిఫాబాద్, ఆగస్టు 31 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంట్లో కుటుంబ సభ్యులు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ డీసీసీ అధ్యక్షుడు కె. విశ్వ ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వ ప్రసాద్ రావు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. సొంత ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు ఇళ్లు అందించడం ద్వారా వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాపర్తి కార్తీక్, జాడి వినోద్, గోవింద్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడు జావిద్ కాంగ్రెస్ కార్యకర్తలు అసాద్, శివ ప్రసాద్, సాయి, నిఖిల్, రఫ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఇందిరమ్మ గృహాల దరఖాస్తులు




**సోనాల ఆగస్టు 31 ప్రజాజ్యోతి** సోనాల మండల కేంద్రంలో నిర్వ హించిన ప్రజావాణిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇండ్లు' పథకం కింద సొంతింటి కల నెరవేర్చుకునేందుకు ప్రజావాణికి దరఖాస్తుదారులు పోటెత్తుతున్నారు స్థానిక రైతు వేదిక లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సొంత ఇల్లు లేని పేదలు, నిరుపేద కుటుంబాల నుంచి ఇందిరమ్మ గృహాల కోసం వినతులు అందాయి.గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు, సాంకేతిక కారణాల వల్ల పేర్లు నమోదు కాని వారు ప్రజావాణి ద్వారా తమ విజ్ఞప్తులను అధికారులకు సమర్పిస్తున్నారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి రత్నాకర్ రావు మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తును సంబంధిత అధికారులకు పంపి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని తెలిపారు.

## ఏకశిలా ధ్వజ స్తంభం వార్షికోత్సవం



**రామకృష్ణాపూర్, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని విజయ గణపతి దేవాలయ ప్రాంగణంలో ఏకశిలా ధ్వజ స్తంభం ప్రథమ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం అభయాంజనేయ స్వామి, సంతోషిమాత, అయ్యప్ప ఆలయాల ముందు నిర్మించిన నూతన షెడ్లను కృష్ణమూర్తి అయ్యప్ప గురుస్వామి, అర్చకులు రాజేందర్ శర్మ, సతీష్ శర్మ ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం షెడ్లు నిర్మించిన హనుమాన్ భక్త బృందాన్ని ఆలయ కమిటీ అభినందించింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్దపల్లి ఉప్పలయ్య, సీతారాం రెడ్డి, హనుమాన్ భక్త బృందం అధ్యక్షుడు దురిశెట్టి రవి, ప్రధాన కార్యదర్శి గంగుల యాదవ్, కోశాధికారి బద్రి సతీష్, ప్రచార కార్యదర్శి గోనె రాజేందర్, ఉపాధ్యక్షులు అప్పాల రవి, ముద్దసాని శ్రీనివాస్, సభ్యులు జంగంపల్లి లింగయ్య, శ్రావణ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరడిగొండలో దోమల నివారణ మందు పిచికారి



**నేరడిగొండ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ నేరడిగొండ గ్రామ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. వర్షాకాలంలో దోమల బెడద పెరిగే అవకాశం ఉండటంతో గ్రామంలోని పలు ప్రాంతాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, మురుగు కాలువలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, దోమల ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాల్లో సిబ్బంది ప్రత్యేకంగా మందు పిచికారీ చేశారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఏలేటి నీలిమ రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అవసరమైన చర్యలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.దోమల నివారణకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మందు పిచికారీ చేయించడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తూ పారిశుధ్యం, ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్న సర్పంచ్‌ను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు ఏలేటి రవీందర్‌రెడ్డి, సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్‌సింగ్, తోహేద్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కిషోర్ కుమార్ సేవలు మరువలేనివి





## బదిలీలు, పదవీ విరమణలు ఉద్యోగ జీవితంలో సహజమే

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 31 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లాకు రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా కిషోర్ కుమార్ అందించిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో బదిలీలు, పదవీ విరమణలు సహజమని పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ వరంగల్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు కార్యక్రమం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బాలిగ్ అహ్మద్, ఏడి ల్యాండ్ సర్వే రికార్డ్స్ నరసింహమూర్తి పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కిషోర్ కుమార్ రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా భూ సమస్యల పరిష్కారం, ధాన్యం కొనుగోళ్లు, ఎన్నికల నిర్వహణ తదితర అంశాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారని ప్రశంసించారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోళ్లను సకాలంలో, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి చేయడంలో ఆయన కీలకంగా పనిచేశారని అభినందించారు. వరంగల్ జిల్లాలోనూ ఇదే అంకితభావంతో పనిచేసి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.అలాగే, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా బాలిగ్ అహ్మద్, ఏడి ల్యాండ్ సర్వే రికార్డ్స్‌గా నరసింహమూర్తి సుదీర్ఘకాలం క్రమశిక్షణతో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారని కలెక్టర్ తెలిపారు. అనుభవజ్ఞులైన ఈ అధికారులు పదవీ విరమణ చేయడం జిల్లాకు లోటేనని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా భావి జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.వీడ్కోలు సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో విధులు నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. తన విధుల నిర్వహణలో సహకరించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం, ప్రజావాణి నిర్వహణ, ఎన్నికల విధులు, వరదల సమయంలో సహాయక చర్యల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ప్రతి అధికారి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.పదవీ విరమణ పొందిన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బాలిగ్ అహ్మద్, ఏడి ల్యాండ్ సర్వే రికార్డ్స్ నరసింహమూర్తి మాట్లాడుతూ, తమ ఉద్యోగ జీవితంలో సహకరించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. తమ సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో ఎదురైన అనుభవాలను ఈ సందర్భంగా పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోఆప్షన్ సభ్యుల ఎన్నిక మళ్లీ వాయిదా

## ఆదిలాబాద్ మున్సిపాలిటీ లో రాజకీయ డ్రామా

## కొనసాగుతున్న ఆదిలాబాద్ బల్దియా పై పట్టుకు

## కాంగ్రె స్, బిజెపి ల పోరాటం

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 31, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ మున్సిపాలిటీ లో మళ్లీ టెన్షన్ కు తెరపడిం ది. ఆదిలాబాద్ బల్దియా పై పట్టు సాధించేందుకు ఒక వై పు కాంగ్రెస్, మరోవైపు బిజె పిలు పట్టుబడుతునే ఉ న్నాయి. గత ఎన్నికల్లో చైర్మ న్ పీఠం దక్కించుకు నేందు కు బిజెపికి స్పష్టమైన మె జారిటీవచ్చి నప్పటికీ బిఆ ర్ ఎస్ పార్టీ నేత, మాజీ మంత్రి జోగు రామన్న ఆడి న రాజకీయ డ్రామాలో బిజె పి దక్కించు కో లేకపోయింది. అతి తక్కువ స్థానాలను కైవసం చేసుకున్నప్పటికీ బి ఆర్ఎస్ నేత మాజీ మంత్రి జోగు రామన్న చివరి క్షణంలో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలకు తమ సభ్యులను అ ప్పగించడం వల్ల స్వతంత్ర అబ్యర్థుల మద్దతుతో ఓ స్వతంత్ర అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ తిరుగు బాటు అభ్యర్థి చైర్మెన్ పీఠాన్ని, ఎంఐఎం పార్టీ వైస్ చైర్మెన్ ఫీఠాన్ని దక్కిం చుకున్నాయి. ఈ లొల్లి అంతకే ముగిసినప్పటికీ మళ్లీ మునిసిపాలిటీలో లొల్లి మొ దలైంది. చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక అనంతరం వెంటనే కోఆప్షన్ సభ్యుల ఎన్నిక జ రగాల్సి ఉండగా వాయిదా వేశారు. కోఆప్షన్ సభ్యుల ఎన్నిక గత రెండు నెలల క్రి తం నిర్వహించినప్పటికీ చి వరి క్షణంలో వాయిదా వేశారు. కో ఆప్షన్ సభ్యుల ఎన్ని కకు బిజెపికి స్పష్టమైన మె జారిటీ ఉండడం వల్ల ఆ పా ర్టీకి కో ఆప్షన్ సభ్యులను ని య మించుకనే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడ దని బిఆర్ఎస్, కాంగ్రెస్ పా ర్టీలు చేతులు కలిపి పట్టుదలతో ఉంటూ అనుకున్నది సాదిస్తున్నారు. నలుగురు కో ఆప్షన్ సభ్యులను ఎన్ను కోవాల్సి ఉండగా పూర్తి మె జార్టీని కూడా పట్టుకొని ఉ న్న బిజెపి నలుగురు కోప్షన్ సభ్యులను గెలిచే అవకాశా లు ఉండడంతో ఈ ఎన్నిక ను పూర్వకంగానే చైర్మన్ వాయిదా వేసినట్లు తెలుస్తోం ది.కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేకపోవడం వల్ల బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ కి చెందిన చైర్మన్ మరో సారి ఈ ఎన్నికలను వాయిదా వేసే అవకాశాలు ఉన్నట్లు ప్ర జా జ్యోతి ఊహించిన విదంగానే ఎట్టకేలకు కో అప్షన్ స భ్యల ఎన్నిక వాయిదా ప డింది. ఇదివరకే బిజెపి నా యకులు కౌన్సిలర్ లు జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ కో ఆప్ష న్ సభ్యుల ఎన్నికలు నిర్వ హించాలని, మళ్లీ వాయిదా కు ప్రయత్నిస్తున్నారని వివ రించారు. తప్పకుండా ఈ సారీ కో అప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించాలని కోరారు. అయినప్పటికి ఊహించిన విదంగానే మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక వాయిదా పడింది. ఎన్నికకు సిద్దమయి ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల శంకర్, ఎం పీ గోడం నగేష్ లు తమ పా ర్టీ కౌన్సిలర్ లను తీసుకొని అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసిన మున్సిపల్ కార్యాల యానికి చేరుకున్నారు. ము న్సిపల్ చైర్మన్ స్థానంను మె జారిటీ ఉన్నా చివరిక్షనం లో చేజారీపోవడం వల్ల కనీ సం కో ఆప్షన్ సభ్యులతో నై నా మునిసిపాలిటీపై తమ పట్టును నిలుపుకోవాలని బిజెపి పట్టుబడి విఫలమైంది. ఇదిలా ఉండగా ఆదిలా బాద్ మునిసిపాలిటీ పై బి జెపి పెత్తనం ఏ మాత్రం ఉం డ నివ్వవద్దని, తమ ఆదీ నంలోనే ఉండాలి అని కాంగ్రెస్ పెద్దలు పట్టు బట్టి స మావేశం వాయిదాలు తో ఎన్నికను సైతం సాగ దీస్తు న్నారు. అందుకు బిఆర్ఎ స్, ఎంఐఎం నేతలు కూడా కాంగ్రెస్ కు మద్దతుగా నిలుస్తున్నారు.గతంలో ఓ



మారు వాయిదా పడ్డ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక మళ్లీ జరుగుతాయా లేకా గతంలో మాదిరి గానే చైర్ పర్సన్ తనకు ఉన్న అధికారంతో వాయిదా వేస్తారా అనే ఉత్కంటకు చైర్ పర్సన్ తెర దింపారు. బిజెపి సభ్యులు తమ మెజారిటీ సభ్యులతో సమావేశానికి ముందుగానే హాజరుకాగా ఆలస్యంగా వచ్చిన చైర్ ప ర్సన్ బండారి అనూష సతీ ష్ కాంగ్రెస్, బిఆర్ఎస్ స భ్యులతో కలిసి సమావే శానికి హాజరై ముందుగా అభి వృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ తర్వాతే కోఆప్షన్ స భ్యుల ఎన్నిక అంటూ నినా దాలు చేస్తూ ప్లే కార్డులను ప్రదర్శిస్తూ బయటకు వెల్లి పోయారు. సమావేశం మరో సారి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి కాంగ్రెస్ విఆర్ఎస్ సభ్యులతో కలిసి మళ్లీ ఎన్ని కను వాయిదా వేశారు. ము న్సిపల్ చైర్ పర్సన్‌కు స మావేశాన్ని తన స్వతాగా వాయిదా వేసే అధికారం కేవలం రెండుసార్లు మాత్రమే ఉంది. ఈ రెండు అవకాశా లను కూడా చైర్పర్సన్ పూర్తి చేసుకున్నారు. కోఆప్షన్ స భ్యుల ఎన్నిక మళ్ళి వా యి దా పడడంతో బిజెపి నాయ కులు మరోసారి తమ స్వరా న్ని మరింత పెంచారు.

## ఆంజనేయస్వామి మందిర నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీ జి నగేష్



**ఇచ్చోడ, ఆగష్టు 31,( ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ ఇచ్చో డ మండలంలోని పట్వారి గూడలో26 లక్షలతోమం జూరు ఆయన శ్రీ ఆంజనే యస్వామి ఆలయ నిర్మా ణానికి సోమవారం భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో 8 లక్షలతో వేసిన సి సి రోడ్డు పనులు ప్రారం భించారు.ఈ కార్య క్రమంలో శ్రీ. నారాయన్ మహారాజ్ మాదాపూర్ కర్, బీజేపీమం డల అధ్యక్షులు రమేష్ టే హారే, నాయకులు సుభాష్ పాటిల్ హరన్, స్థానిక సర్పంచ్ ఇమ్రాన్, పెందూర్ కేశవ్, బాలాజీ దహా లే, కసల్ చంద్, మహమూద్, ము రాద్, గ్రామ పటేల్, దేవారి, మహాజన్ గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ ఎంజెపి పాటశాల లో వసూల్ రాజాలు

**భలవంతంగా వసూలు చే స్తున్న సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి**

**టిజివిపి జిల్లా నాయకులు కొట్టూరి ప్రవీణ్**

**జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం**



**ఇచ్చోడ, ఆగష్టు 31 (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఉన్నన ర్సాపూర్ మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలలో వసూల్ రాజాలు పెరిగి పోయారని, విద్యార్థుల నుంచిసిబ్బంది భలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని టీజీవీపీ జిల్లా నాయకులు కొట్టూరి ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆదిలాబాద్లో జిల్లా కలేక్టర్ రాజర్షి షాను కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నర్సా పూర్ఇచ్చోడ ఎంజెపి పాఠశాలలో సంక్రాంతి సెలవు ల తరువాత లేటుగా వచ్చిన పిల్లలనుండి జరిమానా (ఫైన్) గా రూ 23000/- లు డబ్బులు అక్షరాల 23 వేల రూపాయలకు పైన వసూలు చేసి వాటితో సీసీ కెమె రాలు కొనుగోలు చేసినా మని చెప్పారని, ప్రభుత్వంపేద విద్యార్థుల కొరకు అన్ని విధాల సౌకర్యాలు సమకూ ర్చడంలో ముందుంది కానీ ఉపాధ్యాయులు విద్యార్థుల నుండి అకారణంగా డబ్బు లు వసూలు చేయడం ఎం దుకని ప్రశ్నించారు. ఫేర్వెల్ పార్టీకి సంబంధించి తొమ్మి దవ తరగతి, పదవ తరగతి విద్యార్థుల ఒక్కొక్కరి దగ్గర వెయ్యి రూపా యలు చొప్పున వసూలు చేశారని వివరించారు. ఒక వేళ పేద విద్యార్థులు వెయ్యి రూపాయలు ఇవ్వలేని పక్షంలో వారికి సంబం ధించిన కాస్మోటిక్స్ నుండి కట్ చేసుకున్నారని, ఇది ఏమిటి ఎందుకు ఇలా డబ్బులు అడుగుతున్నారు అని ప్రశ్నించిన విద్యా ర్థులను పాఠశాల నుండి డిస్మిస్ చేశారని, టిసి ఇస్తానని భ య భ్రాంతులకు గురి చేశారని ఈ విషయం తెలిసి టీజీ వీపీ తరపున తాను ప్రశ్నించగా కొందరు విద్యార్థులను మోటివేట్ చేసి ఏమి డబ్బులు అడగలేరు అని పేపర్ స్టే ట్మెంట్ ఇప్పించారు కానీ త ర్వాత బయటకు వచ్చిన విద్యార్థులు తమ బాధనుమాతో విన్నవిం చడంతో తాము మీ దృష్టికి తీసుకురావడానికి ఈ వినతి పత్రాన్ని సమర్పిస్తున్నామని అన్నారు.ఆ పాఠశాలలో విద్యార్థులకు చదువు చెప్పే ఉపాధ్యాయు లకు సరైన అర్హతలు లేవని తెలిసిందని, వీటన్నింటి పైన తక్షణమే సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, పేద విద్యార్థులకు న్యాయం చేకూ ర్చాలని కోరారు. ఒక వేళ సిబ్బంది పై చర్యలు తీసుకోని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు.

## గ్రామంలో చేపట్టే పనులు అవసరమైన నిధుల గురించి గ్రామస్తులకు వివరణ



**దిలావర్ పూర్ , ఆగస్టు 31,( ప్రజాజ్యోతి ).**గ్రామీణ వికాస్ భారత్‌లో భాగంగా 2007-2008 సంవత్సరానికి చేపట్టాల్సిన గ్రామాల అభివృద్ధి, మౌలిక సుపాయల కల్పన మరియు పని కోరిన కుటుంబాలకు 125 రోజుల పని కల్పించేందుకు వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజివిక మిషన్ గ్రామీణ పథకంలో భాగంగా 3 సంవత్సరాల ప్రణాళిక తయారు చేయుట కు సోమవారం దిలావర్‌పూర్ గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గ్రామసభలో చర్చించారు.గ్రామంలో చేపట్టే పనులు, వాటికి అవసరమైన నిధుల వివరాలను గ్రామస్థులకు వివరించారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ అక్షర అనిల్, ఉపసర్పంచ్ సుకేష్, పంచాయతీ కార్యదర్శి మహేందర్, టెక్నికల్ అసిస్టెంట్ రమణ, వార్డ్ సభ్యులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితంలో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇళ్ళు

### ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి





**తాంసి, ఆగష్టు 31, (ప్రజా జ్యోతి)** ప్రభు త్వం ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు జీవితాల్లో వెలుగులు నింపు తోందని ఆదిలాబాద్ మార్కె ట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.తాంసి మండలంలోని వడ్డాడి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్లగృహ ప్రవేశాల వేడుకల్లో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నూతనంగా గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులకు వారు అభినందనలు తెలిపి, ప్రభుత్వం అందజే స్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని పేర్కొన్నారు. పలునూత నంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కార్యక్రమం లో ఇంద్రవెల్లి మార్కెట్ చై ర్మన్ ఊహ్రాడే ఉత్తమ్, మా వల ఎంపీడీఓ ముత్యం రావు, హౌసింగ్ ఏ ఈ వాసవి, మావల సర్పంచ్ ధర్మపురి చంద్ర శేఖర్, మావల ఉపసర్పంచ్ స్వప్న అడెలు, సెక్రె టరీ విజయలక్ష్మీ, గ్రామ సర్పంచ్ బెండు జయసుధ గంగాధర్, మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, ఆత్మ చైర్మన్ కౌడల నా రాయణ, మండల కన్వీనర్ కౌడల సంతోష్, కాంగ్రెస్ వాడ్డాది నాయకులు పోతాకంటి నవనీత్ రెడ్డి, గడ్డం నవీన్, కేమా హను మండ్లు, దేవరీ గంగాధర్ స్థానిక ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాపాలను తొలగించే పాపహరేశ్వరునికి ప్రత్యేక పూజలు



**దిలావర్ పూర్ , ఆగస్టు 31,( ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలంలోని ప్రసిద్ధ కదిలి పాపహరేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి.కదిలి పాపహరేశ్వరాలయం విశేషాలుదైవం ఈ ఆలయంలో కొలువైన శివుడిని పాపహరేశ్వర స్వామి లేదా పాపన్న అని పిలుస్తారు ఈ ఆలయం యొక్క ప్రాముఖ్యత శ్రావణ మాసంలో శివనామస్మరణతో ఆలయం మార్మోగుతుంది. భక్తులు సోమవారాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు.స్థల పురాణం ప్రకారం తెలుసుకుంటే పరశురాముడు తన తల్లిని వధించిన పాపపరిహారం కోసం ఇక్కడ తపస్సు చేసి శివలింగాన్ని ప్రతిష్టించాడని నమ్ముతారు. ఈ ఆలయం యొక్క దర్శన సమయా లు ఉదయం 6:00 నుండి మధ్యాహ్నం 12:30 వరకు, తిరిగి సాయంత్రం 4:00 నుండి రాత్రి 9:00 వరకు భక్తులకు దర్శనం లభిస్తుంది.

## గణపతి ఉత్సవాలపై నిర్వాహకులకు అవగాహన



**నేరడిగొండ, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):**జిల్లా వ్యాప్తం గా గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించే దుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్‌రెడ్డి తెలిపారు.సెప్టెంబర్ 1వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గంటలకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తానిషా గార్డెన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరుకాను న్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసే గణపతి మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, హిందూ సంఘాల నాయకులు, స్థానిక కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని డీఎస్పీ కోరారు.గణపతి ఉత్సవాల సందర్భంగా మండపాల ఏర్పాటు, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలు, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ భద్రత, డీజేలు--అధిక శబ్ద నియంత్రణ, మహిళలు, చిన్నారుల భద్రత, అగ్నిప్రమాదాల నివారణ తదితర అంశాలపై నిర్వాహకులకు పోలీస్ శాఖ అవగాహన కల్పించనుంది. భక్తిశ్రద్ధలతో పాటు సామాజిక బాధ్యతతో ఉత్సవాలను నిర్వహిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని డీఎస్పీ జీవన్‌రెడ్డి కోరారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, హిందూ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు సెప్టెంబర్ 1న జరిగే సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హల్ద్వానీ "శుద్ధీకరణ" ఘట నపై ఎఫ్ ఐఆర్ నమోదు చేయాలి

## ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

## జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ పరమేశ్వర్ కోలేట్కర్

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 31, (ప్రజా జ్యోతి )**హల్ద్వానీ శుద్ధీకరణ ఘటన పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చే యాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ పరమేశ్వర్ కోలేట్కర్ డిమాం డ్ చేశారు. ఈ మేరకు సోమ వారం అదిలాబాద్ జిల్లా కేం ద్రంలోనిటూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉత్తరాఖండ్ హల్ద్వా నీలో కాంగ్రెస్ జాతీయ అ ధ్యక్షులు, సీనియర్ దళిత నాయకులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న సభ అనంతరం రామలీలా మైదానంలో "శు ద్ధీకరణ" కార్యక్రమం నిర్వ హించిన ఘటనపై బాధ్యు లపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ఇతర వర్తించే చట్టాల కింద ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పరమేశ్వర్ కోలేట్కర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 అంటరాని తనాన్ని పూర్తిగా నిషేధించిందని, కులం పేరుతో ఒక మనిషిని లేదా ఆయన పాల్గొన్న కార్య క్రమం జరిగిన ప్రదేశాన్ని అపవిత్రంగా చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.దళిత నాయకుడు పాల్గొన్న సభ జరిగిన ప్రదే శాన్ని శుద్ధీకరణ చేయడంకుల వివక్ష, అంటరానిత నం,బిజెపి--ఆర్ఎస్ఎస్ మనువాద భావజాలానికి ప్రతి బింబంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమాన్ని బహిరంగంగా సమర్థించి న ఉత్తరాఖండ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు మహేంద్ర




భట్ పాత్ర పై కూడా సమగ్ర దర్యాప్తు చే యాలని డి మాండ్ చేశా రు. మనువాద భావజాలం కాదు రాజ్యాంగ భావజాల మే దేశానికి మార్గదర్శకం అని, దళితుల గౌరవం అని, సామాజిక సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది అని పరమే శ్వర్ కోలేట్కర్ స్పష్టం చేశా రు.ఈ కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు కాంబ్లే శివాజీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మంథని సానియా, మనల లింగన్న, కార్య దర్శులు పుంద్ర నర్సింగ్, దయా నంద్, టౌన్ అధ్యక్షులు చంద్రాల రాహుల్, గుడి హ త్నూర్ అధ్యక్షు లు దౌలత్ రావు, బండారి సతీష్, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఓటరు పేరు జాబితాలో ఉండాలి

**ఆదిలాబాద్ మార్కెట్ కమి టీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 31, (ప్రజా జ్యోతి )** అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పే రు ఓటరు జాబితాలో ఉండే లా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క ఓటు కూడా కోల్పో కుండా జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన స వరణలు చేపట్టాలని ఆది లాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రె డ్డి సూచించారు. ప్రత్యేక తీ వ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా భో రజ్ మండలం గిమ్మ గ్రా మంలో ఆయన సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లా డుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలు వైనదని అన్నారు. 18 ఏళ్ల నిండిన ప్రతి యువతీ, యు వకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించా రు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో తప్పులు ఉంటే గ్రామ సభల ద్వారా అధికారుల దృష్టి కి తీసుకెళ్లి సవరణలు చేయించుకోవాలని కోరారు. ప్రతి కుటుంబం తమ ఓట రు వివరాలను పరిశీలించు కోవాలని, అర్హత ఉన్న వారి



పేర్లు జాబితాలో లేకపోతే వెంటనే నమోదు చేసుకునే లా చూడాలని అన్నారు. ఓటరు జాబితా పారదర్శ కంగా, తప్పుల్లేకుండా రూ పొందించేందుకు ప్రజలు అధికారులు, బీఎల్ఓలకు స హకరించాల ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జి పి ఓ శివ మూర్తి , ఎం ఆర్ ఓ బాబు సింగ్ , దీపక్ రావు, బి ఎల్ ఓలు గోంటిముక్కు లా నర్సింగ్, ఆలేచెట్టి అశోక్, రామన్న, అలీం తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఉద్యోగ విరమణ సహజం

## రామచంద్రరాజు ను సన్మానించిన టీఎన్జీవోస్ నాయకులు

**ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 31( ప్రజా జ్యోతి )**ఆదిలాబాద్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామచంద్ర రాజు సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సంద ర్భంగా ఆయనను జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువా క్రప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నవీన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవల్లో రామచంద్రరాజు అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం భవిష్యత్తులో ఆయన ఆయురారోగ్యాలతో, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు



శివ కుమార్, అసిస్టెంట్ ట్రెజరీ అధికారులు రమణ చారి, హారిక, గంగాధర్, సబ్ ట్రెజరీ అధికారులు సయీం, రవిచంద్ర, విద్యాసాగర్, ట్రెజరీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు చంద్ర మోహన్, నవీన్, స్రవంతి, అన్నపూర్ణలతో పాటు జిల్లా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కులు,జీవనోపాధికి ప్రాధాన్యత ఇవ్వాలి

**ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**నేరడిగొండ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** వన్యప్రాణుల సంరక్షణతో పాటు అటవీ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న ప్రజలు, గిరిజనుల హక్కులు, జీవనోపాధి, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం అసెంబ్లీ హాలులో జరిగిన తెలంగాణ శాసనసభ వన్యప్రాణులు, పర్యావరణ కమిటీ ప్రాథమిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వన్యప్రాణుల సంరక్షణ, అటవీ సంపద పరిరక్షణ, పర్యావరణ సమతుల్యతతో పాటు అటవీ ప్రాంత ప్రజలు, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై కమిటీ సభ్యులు విస్తృతంగా చర్చించారు. పర్యావరణ పరిరక్షణ ఎంత ముఖ్యమో.. అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల జీవనోపాధి, హక్కులు, అభివృద్ధి కూడా అంతే ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నా రు. పర్యావరణ పరిరక్షణ పేరుతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వారి సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్ర మాలను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.బోథ్ నియోజకవర్గం అటవీ సంపద, వన్యప్రాణులు, గిరిజన జనాభా పరంగా ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని అనిల్ జాదవ్ తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న అటవీ హక్కులు, వన్యప్రాణుల వల్ల పంటలు, ఆస్తులకు కలుగుతున్న నష్టం, రహదారులు, మౌలిక వసతులు, జీవనోపాధి తదితర సమస్యలను కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

## మాసాయి పేట గ్రామపం చాయతీ సర్పంచ్ ఉప ఎన్నిక త్వరగా నిర్వహించండి

**కలెక్టర్ కు విన్నవించిన గ్రామస్తులు**



**కడెం, ఆగస్టు 31(ప్రజా జ్యోతి):**మండలంలోని మాసాయి పేట గ్రామ పంచాయితీ సర్పంచ్ ఉప ఎన్నికను త్వరగా నిర్వహించా లని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సోమ వారం జిల్లా కలెక్టర్ కు ప్రజా వాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమండలంలోని మాసాయిపేట గ్రామా నికి చెం దిన సర్పంచ్ దుర్గం లహరిక ఇటీవల ఆత్మ హత్య చేసుకున్న విషయం తెలిసిందే. అప్పటినుండి ఇప్పటివరకు గ్రామ పంచా యతీకి సర్పంచ్ లేక ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్లు గ్రామంలో పనిచేస్తున్నారని, సర్పంచ్ లేకపోవడం వల్ల గ్రామంలోని సమస్యలకు పరిష్కారం దొరకడం లేదని గ్రామస్తులు అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామంలో సర్పం చ్ ఉప ఎన్నికను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో రత్నాల రాజేష్ దుర్గం పోషన్న, రాజేశ్వర్ గౌడ్, దాసరి రాజే ష్, మామిడి పెల్లి శేఖర్ సంగేమ్ రమేష్, పీలి రాజెం దర్ ప్రసాద్ , దూస లక్ష్మన్, మూల రాజు, దుర్గం లింగన్న, తది తరులు పాల్గొన్నారు.

# కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికను వాయిదా వేయడం ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేయడమే

### ఎన్ని అడ్డంకులు సృష్టించి నా కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించి తీరుతాం

### మూడు పార్టీ ల కలయిక మరోసారి భహిర్గతంఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 31, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికను మళ్లీ వాయిదా వేయడం ప్ర జాస్వామ్యంను అపహస్యం చేయడమేనని, ఎన్ని అడ్డం కులు సృష్టించినా, ఆలస్యమైనా కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించి తీరుతామని ఎమ్మెల్యే పాయల శంకర్ పేర్కొన్నారు.ఆదిలాబాద్ మున్సిపాలిటీ లో సోమవా రం నిర్వహించాల్సిన కో-ఆ ప్షన్ సభ్యుల ఎన్నికకు ఎ మ్మెల్యే పాయల్ శంకర్, ఎం పీ నగేష్ లు హాజరయ్యా రు. అయితే ఎన్నిక నిర్వ హించాల్సిన సమయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సభ ను ఖాళీ చేసి, ఎన్నిక నిర్వ హించేందుకు అనుకూల వా తావరణం లేదనే కారణంతో ఎన్నికను వాయిదా వేసే ప్రయత్నం చేయడం దుర దృష్టకరమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్రంగా విమ ర్శించారు. బీజేపీ కి స్పష్ట మైన మెజారిటీ సభ్యుల మద్దతు ఉంది. మెజారిటీ సభ్యుల అంగీకారంతో ఇప్పటికే వారి సంతకాలు సేక రించామని, అందుకు సం బంధించిన వీడియో ఆధా రాలు కూడా తమ వద్ద ఉ న్నాయని ఎమ్మెల్యే తెలిపా రు. అయినప్పటికీ ఏదో ఒక సాకు చూపించి ఎన్నికను వాయిదా వేయాలని ప్రయ త్నించడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరో పించారు. కో-ఆప్షన్ ఎన్నిక నిర్వాహణకు సంబంధించి గౌరవ హైకోర్టు ఇచ్చిన తీ ర్పును కూడా పక్కన పెట్టే విధంగా వ్యవహరించడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. న్యాయస్థానం ఆదేశాల ను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్ప ష్టం చేశారు.ఎన్నికను వాయిదా వేసే ఈ ప్రయత్నంపై తమ వద్ద ఉన్న వీడియో రికార్డులు, మెజారిటీ సభ్యుల సంతకాలతో సహా అన్ని ఆధారాలను సమర్పించి హై కోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటం చేస్తామని పాయల్ శంకర్ తెలిపారు. మూడు పార్టీల కుమ్మక్కు మరోసారి బహిర్గతం అయిందని, ఈపరిణామంతో ఎంఐఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్ మూడు పార్టీల స్నేహం మరోసారి బ హిర్గత మైందని ఎమ్మెల్యే ఆ రోపించారు. ప్రజల ముందు ఒకలా, మున్సిపల్ వ్యవహా రాల్లో మరోలా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ ద్వంద్వ వైఖరి ఈ ఘటనతో బయటపడిం దన్నారు. ప్రజాస్వామ్య పద్ధ తిలో మెజారిటీ సభ్యుల అ భిప్రాయాన్ని గౌరవించి ఎన్ని క నిర్వహించాల్సి ఉండగా, రాజకీయ ప్రయోజనాల కో సం ఎన్నికను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధ మని ఎమ్మెల్యే అన్నారు.మెజారిటీ స్పష్టంగా ఉన్న ప్పుడు ఎన్నికను ఎదుర్కో వడానికి ఎందుకు భయప డుతున్నారో ప్రజలకు సమా ధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్నికను ఎన్ని విధాలుగా అడ్డుకునే ప్ర యత్నాలు చేసినా, ప్రజా స్వామ్యాన్ని కాపాడేందుకు బీజేపీ వెనక్కి తగ్గదని, అవ సరమైతే న్యాయపరంగా అ న్ని మార్గాల్లో పోరాడి కో-ఆ ప్షన్ ఎన్నికను నిర్వహించే లా చర్యలు తీసుకుంటామ ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు.



# కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ను బహిష్కరించి వాయిదా వేసిన మున్సిపల్ చైర్ పర్సన్

### ముందుగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూకబ్జాలపై విచారణ

### ఆ తర్వాతనే కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వాహించాలంటూ నినాదాలు

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 31, (ప్రజా జ్యోతి )** ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో సభ్యుడు పాయల్ శంకర్ భూకబ్జాలపై విచారణ జరి పించిన తర్వాతనే మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించా లని వైస్ చైర్మన్ తో పాటు పాలక పక్ష కూటమి సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం మున్సి పల్ లో కోఆప్షన్ ఎన్నిక సం దర్భంగా కౌన్సిలర్లు బయట కు వచ్చి ఎన్నికను బహిష్క రించారు. స్థానిక ఎమ్మెల్యే ఎక్స్ అఫిషియో మెంబర్ గా ఉన్న పాయల్ శంకర్ ము న్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ అసైండ్ భూములను కబ్జా చేసి తన భార్య పేరుతో ,అల్లుని పేరు మీద కు టుంబ సభ్యుల పేరు మీద, బినామీల పేర్లతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నార ని ఆరోపించారు. బట్టి సావ ర్గం గ్రామ పరిధిలోని ప్రభు త్వ అసైండ్ భూమి సర్వే నంబర్ 72ల3లో తన భార్య పేర 5 కోట్ల రూపా యల విలువ చేసే 15 ప్లాట్లు రిజి స్ట్రేషన్, ఇండస్ట్రియల్ కారి డార్ ప్రతిపాదిత ప్రాంతాలై న భోరజ్ మండలం హత్తి ఘాట్, గూడ రాంపూర్, గిమ్మ గ్రామాల పరిధిలో దాదా పు 500 ఎకరాల భూములో ఈడీ కంట్రోల్లో ఉన్నా కూడా వాటిని అమ్మివేసి అక్రమా ల కు పాల్పడ్డారని ఆరోపించారు. 500 ఎకరాలు ఎమ్మెల్యే కుటుం బ సభ్యులు, బంధు వులు బినామీలవే అనే ఆ రోపణలు.. పత్రికా




కథనాలు ఇవే కాక మరిన్ని భూ క బ్జా ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ జరి పించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరారు. రిమ్స్ వెనకాల 2/3 సర్వే నెంబర్లు సుమారు 500 కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి కబ్జా చేశారని అదేవిధంగా చిలు కూరి లక్ష్మీ గార్డెన్, రత్నా గార్డెన్ మధ్యల సు మారు 9 ఎకరాల ఎఫ్ టి ఎల్ ల్యాండ్ లో కబ్జాలో ఉన్నాడని పేర్కొన్నారు. ఇవ న్నీ పైన పూర్తి విచారణ జరిపించిన తర్వాతనే కోఆప్షన్ ఎలక్షన్ కు వెళ్లాలని సభ్యు లందరూ చైర్ పర్సన్ పోడి యం వద్దకు వచ్చి గొడవ చే యడం వల్ల ఈ సభను ము న్సిపల్ చైర్ పర్సన్ వాయి దా వేసి తదుపరి కార్యాచర ణ ప్రభుత్వం దృష్టికి పై అధి కారుల దృష్టికి తీసుకు వెళ్తా నని చెప్పారు. ఈ కార్యక్ర మంలో ఎంఐఎం , కాంగ్రెస్ , బిఆర్ఎస్ కౌన్సిలర్లు , ఫ్లోర్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో ఆసరాగా 'ప్రణామ్'




డే కేర్ సెంటర్‌లో వృద్ధులతో కలసి అల్పాహారం చేసిన జి ల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 31,( ప్రజా జ్యోతి)** వృద్ధాప్యంలో ఒంటరి తనా నికి దూరంగా ఆహ్లాదకర వా తావరణంలో సమయం గడి పేందుకు 'ప్రణామ్' డే కేర్ సెంటర్లు చక్కటి వేదికగా ని లుస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. వయో వృద్ధులకు సాంత్వన, మాన సిక ఉల్లాసం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కేం ద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. వృద్ధులంతా 'ప్రణామ్' సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.దివ్యాంగులు, వయోవృ ద్ధులు, ట్రాన్స్‌జెండర్‌ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సోమవారం 'ప్రణా మ్' వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ కేంద్రంలోని వసతు లను పరిశీలించారు. వృద్ధులకు అందుతున్న సేవలు, కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ స్వయంగా వృద్ధులకు అల్పాహారం వడ్డించారు. వారితో కలసి అల్పాహారం చేశారు. తమతో కలసి కూర్చొని ఆత్మీయంగా మాట్లా డిన కలెక్టర్‌కు సీనియర్ సిటిజన్లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుతున్న జీవన విధానంతో వయోవృ ద్ధులు ఒంటరితనానికి గురి కాకుండా పగటి సమయంలో ఆహ్లాదకర వాతావరణంలో గడిపేందుకు 'ప్రణామ్' డే కేర్ సెంటర్ ఉపయోగ పడుతుందన్నారు. వృద్ధులకు అవసరమైన ప్రాథమిక సదు పాయాల తోపాటు మానసిక ప్రశాంతత, సామాజిక భద్రత కల్పించడమే ఈ కేంద్రాల ప్రధాన ఉద్దేశమని వివరించారు. కేంద్రంలో అందించే రోజువారీ ఆరోగ్య పర్యవేక్షణ, వినోద కార్యక్రమాలు, పరస్పర ఆత్మీయత వృద్ధుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకో వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధి కారిణి మిల్కా, ఎస్సీ కార్పొరే షన్ ఈడీ మనోహర్, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ సిటిజన్లు తదిత రులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 31, (ప్రజా జ్యోతి )**ప్రజావాణికి వచ్చే దరఖాస్తు లను పెండింగ్‌లో ఉంచకుం డా, నిర్దేశిత గడువులోగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా విన్నారు. ప్రజలు అందజేసిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత శా ఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహ రించాలని, దరఖాస్తుదారులకు సత్వర న్యాయం అందేలా ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. మండలాల వారీగా వివిధ శాఖల్లో పెం డింగ్‌లో ఉన్న ప్రజావాణి ద రఖాస్తులను సమీక్షించి, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో వాటిని పరిష్కరించాల ని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీ క్షించుకోవాలని అధికారుల కు సూచించారు. జిల్లానలు మూలల నుంచి ప్రజలు ప్రజావాణికి హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసు కువచ్చారు. ప్రధానంగా వి ద్య, వైద్య సదుపాయాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఆసరా పింఛన్లు, భూ సంబంధిత సమస్యలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు అనంతరం ట్రెజరీ అండ్ అకౌంట్స్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామచంద్ర రాజు పదవీ విరమణ సందర్భంగా క లెక్టర్ ఆయన దంపతులను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి జ్ఞాపికను అంద జేశారు. ప్రభుత్వ సేవల్లో ఆయన అందించిన సేవలను అభినందించిన కలెక్టర్, భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో సంతో షంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం 'పోషణ్ అభియాన్' లో భాగంగా 'పోషణ్ చర్చా యాప్'పై రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ అధికారు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, డి.ఆర్.ఓ. ప్ర వంతి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ విప్లవం గుండె ఆగిపోయింది

**తిరిగి రాని లోకానికి వెళ్ళిన విప్లవ యోదురాలు రాధక్క**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 31, (ప్రజా జ్యోతి )** ఆ విప్లవగలం ఆగిపోయింది. విప్లవయోద కామ్రేడ్ రాధాక్క (కుర్సంగె మోతి బాయి )ఇక కన్ను మూశారు. విప్లవోధ్య మంలో దాదాపు మూడు దశబ్దాలు పని చేసి భారత పిడిత ప్రజానీ కానికి విశేషామైన సేవాలందించిన కామ్రేడ్ రాధాక్క (కుర్సంగె మోతి బాయి) సోమవారం 31-08-2026సమయం. 6 గంటలకు ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రి లొ చి కిత్స పొందుతూ అమరు రా లయింది. కామ్రేడ్ రాధాక్క మావోయిస్టు రాష్ట్ర స్థాయి నాయకుడు చంద్రన్న సహ చరి. రాదక్క అంత్యక్రియలు 1-09-2026 రోజున ఆది లాబాద్ జిల్లా ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి రోడ్ వాన్వాట్ -మామిడి గూడ మధ్యలొ లింగూగూ డ లొ ఉదయం 11 గంటల కు నిర్వహించడం జరుగు తుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

**రాదక్క ఉద్యమ నేపథ్యం**

కామ్రేడ్ రాదక్కా 1984లొ సిపిఐ యం. ల్ పీపుల్స్ వార్ లొ చేరింది. సిర్పూర్ దళంలో సభ్యురాలుగా పని చేస్తు1986లొ పార్టీ సభ్యు రాలైంది.1989 లొ ఏరియా కమిటీ సభ్యురాలుగా ప్రమో టయింది. ఆదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యురాలిగా 2000 సంవత్సరంలొ ఎదిగింది. 2003లొ కామ్రేడ్ రాదక్కా దండకర ణ్యంకు బదిలీపై వె ళ్లింది. అక్కడ క్రాంతి కారి ఆదివాసీ మహిళ సంఘానికి నాయకత్వం వహించింది. ఈ క్రమంలోనే ఆమెను ఎప్పటినుంచో వేదిస్తున్న గుం డెసమస్య తీవ్రమైంది. చికిత్స కో సం ధండకారణ్యం నుంచి హిస్పిటల్ కు వెళ్లే క్ర మంలో భద్రాద్రి కొత్త గుండె జిల్లా పాల్వంచ లొ అరెస్ట్ య్యింది. 2013 నుండి 2016 వరకు తెలంగాణలోని వివిధ జైల్లాలో ఉంది. 2016 లొ విదుదలయింది. ప్రతుతం సహచరునితో కలి సి పెద్దపల్లి జిల్లా ఎన్ టి పి సి లొ ఉంటుంది. కొంత కాలంగా వివిధ ఆసుపత్రిలొ చికిత్స పొందుతూ సోమ వారం అమరురాలు అయింది.

## రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ వార్షిక తనిఖీ



**రామకృష్ణాపూర్, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌ను బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ వార్షిక తనిఖీలో భాగంగా ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ కేంద్రం, రికార్డులు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులను పరిశీలించారు. పెండింగ్ కేసుల ను త్వరితగతిన పరిష్కరించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమబద్ధంగా ఉంచాలని ఎస్ఐ శ్రీధర్‌ను ఆదేశించారు. ఈ తనిఖీలో మందమర్రి సీఐ రమేష్ పాల్గొన్నారు.

# విమానాశ్రయ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## తుది మ్యాప్ ఆధారంగా శాఖల సమన్వయంతో పనులు జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 31, (ప్రజా జ్యోతి )** జిల్లా కేంద్రంలో ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. విమానాశ్రయ నిర్మాణ పనుల పురోగతి, భూసే కరణ, సామాజిక ప్రభావం అంచనా సర్వే తదితర అంశాలపై కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సోమవారం వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విమానాశ్రయ నిర్మాణానికి సంబంధిం చి 2,009 ఎకరాల తుది మ్యాప్ సిద్ధమైనందున, దా నినే ప్రామాణికంగా తీసుకుని సంబంధిత శాఖలు తమ పరిధిలోని పనులను చేప ట్టాలని సూచించారు. నీటి పారుదల, విద్యుత్, ఆర్ అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, బీఎస్ఎన్ఎల్ తదితర శాఖలు క్షేత్రస్థాయిలో సమన్వ యంతో పనిచేస్తూ అవసరమైన మౌలిక వసతుల అంశాలను త్వరితగతిన పరి ష్కరించాలన్నారు. విలీన గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న భూసర్వే పనులను వెంటనే పూర్తి చేసి, భూసేకరణ ప్రక్రి యను ముందుకు తీసుకెళ్లా లని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి నిర్వాసితులు, భూయజమానులకు ఎలాంటి సందేహాలు, అపోహలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. విలీన గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రాజెక్టు స్వరూపం, భూసేకరణ కు సంబంధించిన వివరా లు, సర్వే ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు అందుబాటు లో ఉండేలా సమాచారాన్ని స్పష్టంగా వివరించి, భూసేకరణ ప్రక్రియ ను పారదర్శకంగా నిర్వహిం చాలన్నారు. విమానాశ్రయ ప్రాజెక్టుకు సంబంధించిన ప నుల్లో శాఖల మధ్య సమ న్వయం అత్యంత కీలకమ ని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో తలెత్తే సమస్యలను అధికారులు పరస్పరం సమన్వయంతో వెంటనే పరిష్కరించి, పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశిం చారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో జగదీశ్వర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ ప్ర భాకర్, ఇరిగేషన్ ఎస్ఈ ప్రభుకళ్యాణ్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుభాష్, వివిధ శాఖల అధికారులు, సంబంధిత తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలి

## పోలీస్ ముఖ్య కార్యాల యంలో 23 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహణ

## సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు

## అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించేందుకు ప్రజలు ముందుకు రావాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 31, (ప్రజా జ్యోతి )** ప్రజా ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కరించాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యా లయంలో నిర్వహించిన ప్ర జా ఫిర్యాదుల కార్యక్రమం లో జిల్లా నలుమూలల నుం చి వచ్చిన ప్రజల నుంచి 23 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ నే రుగా స్వీకరించారు. ప్రతి ఫి ర్యాదుదారుడి సమస్యను ఓర్పుగా విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించా లని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజా సమ స్యలను తక్షణమే స్వీకరించి పరిష్కరించే దిశగా కృషి చేయాలని, బాధితులకు న్యా యం చేయడమే పోలీసు శా ఖ ప్రధాన బాధ్యత అని, ప్ర జలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాల నిసూచించారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, నిష్ప క్షపాతంగా విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఫిర్యాదులను అందజేసిన వారిలో కుటుంబ కలహాలు, కేసుల వివరాలు, ఫోర్జరీ సమస్య లు, భార్య భర్తల సమస్య లు తదితరా అంశాలతో జిల్లా ఎస్పీకి తమ సమస్య లను తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాం ఘిక కార్యకలాపాలు, మాద కద్రవ్యాల విక్రయాలు, చట్ట వ్యతిరేక చర్యలపై సమాచా రం ఉన్న వెంటనే 871265 9973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని కోరారు. సమాచారం అం దించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచు తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల వి భాగం అధికారి జైస్వాల్ కవిత, సిబ్బంది రాకేష్ తది తరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్ర పేరుతోరూ. 11 లక్షల మోసం, నిందితుడి అరెస్ట్

## ఇద్దరు ఏజెంట్లపై కేసు నమోదు

## ఇంకా బాధితులు ఉంటే జిల్లా పోలీసులను సంప్ర దించాలి

## ఆదిలాబాద్ వన్ టౌన్ ఎస్ హెచ్ఓ బి. సునీల్ కుమార్



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 31, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ పట్ట ణంలోని బొక్కలగూడకు చెందిన షేక్ సద్దాం తన స్నేహితుడితో క లిసి హజ్ యాత్రకు వెళ్లేందు కు 2026 సంవత్సరంలో గో ల్డెన్ ట్రావెల్స్ ద్వారా ఏజెం ట్లను సంప్రదించినట్లు పోలీ సులకు ఫిర్యాదు చేశారు. హజ్ యాత్రకు సంబంధించి ఏజెంట్లకు మొత్తం రూ.42 లక్షలు చెల్లించినట్లు ఫిర్యా దులో పేర్కొన్నారు. ఏజెంట్లు గోల్డెన్ ట్రావెల్స్‌కు రూ.31 లక్షలు మాత్రమే చెల్లించారని, మరో రూ.11 లక్షలు బకాయి ఉన్నట్లు గోల్డెన్ ట్రావెల్స్ ద్వారా తెలిసిందని ఫి ర్యాదుదారు తెలిపారు. దీంతో ఫిర్యాదుదారు రూ.6 లక్ష లు, రూ.5 లక్షల చొప్పున రెండు చెక్కుల ద్వారా మిగి లిన రూ.11 లక్షలను నేరు గాగోల్డెన్ ట్రావెల్స్‌కు చెల్లిం చినట్లు పేర్కొన్నారు. హజ్ యాత్ర పూర్తి చేసుకొని తిరి గి వచ్చిన అనంతరం ఏజెం ట్లను సంప్రదించి రూ.11 ల క్షల మొత్తాన్ని తిరిగి ఇవ్వా లని కోరగా పలుమార్లు వా యిదా వేస్తూ వచ్చారని, అ నంతరం ఫోన్‌లు స్విచ్ఛాఫ్‌గా ఉన్నాయని ఫిర్యాదుదా రు తెలిపారు. ఈ ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు.

**నిందితుల వివరాలు:**

ఎ1) ముదాసిర్ అహ్మద్ (32) s/o మానేసూర్ అ హ్మద్, వృత్తి: ఏజెంట్, ఖు బా ఇంటర్నేషనల్స్, నివాసం: తిమ్మాపూర్, నిర్మల్.
ఎ2) మహమ్మద్ ఇనూస్ షేక్ -- పరారీలో ఉన్నాడు.

ఈ కేసులో ఎ1 ముదాసిర్ అహ్మద్‌ను పోలీసులు అరె స్ట్ చేశారు. మరో నిందితు డు ఎ2 మహమ్మద్ ఇనూస్ షేక్ పరారీలో ఉన్నట్లు పోలీ సులు తెలిపారు. నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇతర బాధితులు ఎవరైనా ఉంటే ఆదిలాబాద్ జిల్లా పోలీసు లను సంప్రదించాలని వన్ టౌన్ ఎస్‌హెచ్ఓ బి. సునీల్ కుమార్ తెలిపారు. బాధితు ల వివరాలను పోలీసుల దృష్టికి తీసుకువచ్చి చట్టప రమైన చర్యలకు సహకరిం చాలని కోరారు.